1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం | జనవరి 06, 2024 | www.navatelangana.com

కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ అరుణ దవి, రేణుక దేవి, లక్ష్మణ్, ఉషాదేవి సహకారాలతో శుక్రవారం కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో మహిళలు అందరు కూడా స్వయం ఉపాధి పొందాలన్న ధృఢ సంకల్పంతో మహిళలకు సామాజిక చైతన్యం కలిగించాలన్న సంకల్పంతో ఒకేషనల్ కుట్టు మిషన్ సెంటర్ ల ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలన్నా సంకల్పంతో ఎస్సీ కమిటీ హాల్లో శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.

కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం టీచర్గా గంగా మాధవి ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాసరావు శ్రీను, టెక్నికల్ మేనేజర్ సంతోష్, మైదం చిరంజీవి, అంగన్వాడి టీచర్ పూల, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్ల ఇష్టారాజ్యంతో ప్రయాణీకుల ఇబ్బందులు



నవతెలంగాణ-పర్వతగిరి

సమయ పాలన పాటించకుండా ఆర్టీసీ డ్రైవర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రయాణీకులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ నుండి అన్నారంకు గవిచర్ల మీదుగా, ఉప్పర పల్లి క్రాస్‌ల మీదుగా వెళ్లే బస్సులను ప్రయాణీకులు అక్క డ వేచి ఉంటున్నప్పటికీ డ్రైవర్లు బస్సులు నిలపడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మీ పథకం కింద ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్రయాణీకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మర్యాదలేకుండా మాట్లాడుతున్నారని పలువురు మహిళలు కండక్టర్లతో వాగ్వివాదానికి దిగుతున్నారు. శుక్ర వారం మధ్యాహ్నం పర్వతగిరి బస్ స్టేషన్ లో గంటల కొద్ది బస్సు కోసం నిరీక్షిస్తున్న ప్రయాణీకులను, పట్టించుకోకుండా బస్సు ను ఆపకుండా వెళ్ళడం తో ప్రయాణీకుల అసహనం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రజాపాలన సద్వినియోగం చేసుకోవాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-నల్లబెల్లి

ప్రజా పాలన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మండలంలోని నందిగామ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ నాగులగని సలేంద్ర నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని ఆకస్మికంగా వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య సందర్శించి అభయహస్తం దరఖాస్తుల స్వీకరణను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని, ఐదు గ్యారంటీలతోపాటు ఇతర సమస్యలు (రేషన్ కార్డు, ఆధార్ కార్డు) చెందిన దరఖాస్తులను సాధారణ కౌంటర్లలో అందజేయాలన్నారు. ప్రజాపాలన దరఖాస్తు ఫారంలో ఖచ్చితమైన ఆధార్ నెంబర్, రేషన్ నెంబర్ సరిచూసుకొని నింపాలని సూచించారు. గ్రామ సభలలో అందించిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ డిఓ భాగ్యలక్ష్మి, ఎంపీడీవో విజయ్‌కుమార్, తహసిల్దార్ రాజేష్, ఎంపీ ఓ ప్రకాష్ ఇతర మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న ఆలయం పునర్నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లిలో శ్రీదూడల మల్లిఖార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం గ్రామ ఉపసర్పంచ్ సూరఅశోక్-రాజ్యలక్ష్మి దంపతులు శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం బాలరాజుకు రూ.70,116లు విరాళంగాఅందజేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపిటిసి సూర రమేష్, నాంపల్లి సంపత్, గుంటి అనిల్, అల్లాడి నరసయ్య, సూర రాజు, సూర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండ గ్రామంలో శ్రీరామ సంఘం 19వ వార్షికోత్సవ నూతన క్యాలెండర్‌ను ఆ సంఘం అధ్యక్షులు కుడికాల శ్రీధర్ శుక్రవారం సభ్యుల తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు అక్కినపల్లి సతీష్‌కుమార్, గౌరవ అధ్యక్షులు దర్నోజు దేవేందర్, ఉపాధ్యక్షులు సుధీర్, కోశాధికారి మామిండ్ల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కుడికాల మోహన్, ఆడిట్ కమిటీ సభ్యులు పల్లెపాటి ప్రభాకర్ రావు, పూజారి రాజు, క్యాషియర్లు రాజు, రవి, దేవేందర్, సభ్యులు శ్రీనివాస్, వాసు, రఘు, కోటేశ్వరరావు, రమేష్,దేవేందర్, అశోక్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు చేయూత



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని పాతముగ్దుంపురం గ్రామానికి చెందిన సుంకరి రమేష్, షేక్ మదర్‌లు అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ననుమాస వీరస్వామి, బండారు సత్యం, పోలపల్లి బిక్షపతి, మాజీ ఉపసర్పంచ్ ననుమాస కరుణాకర్, అల్వాల శ్రీనివాస్, శంకేసి రంజిత్,మాదాసి రాజేందర్, షేక్ బొత్త, హైదర్, షేక్ వలి, యాకూబ్‌లు పాల్గొన్నారు.

పిఆర్టీయు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఎస్ ఎస్ పాఠశాలలో పిఆర్టీయు టియస్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా పిఆర్టీయు టియస్ పర్వతగిరి అధ్యక్షులు భూక్యా రాములు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పిఆర్‌టియు కీలక పాత్ర వహిస్తుందని అన్నారు.

ఈ కార్యక్ర మంలో యూనియన్ ప్రతినిధులు వుగ్గె రమేశ్, గఫార్, అశోక్ కుమార్, విశ్వనాథం, నర్సింహారావు, పి.కుమార్, బి.కుమార్, సురేష్, ఖలీల్, గణేష్, ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి సిహెచ్.సత్యనారాయణ రావు,స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు ఎ.భిక్షపతి, బి.రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల దరఖాస్తులకు నేడే చివరి తేదీ

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి గురుకుల విద్యాలయాలలో 2024-25 విద్యా సంవత్సరంనకు గాను 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే గడువు నేటితో ముగియనున్నందున దీనికి అర్హులైన ఎస్సీ,ఎస్టీ బీసీ,ఓసి కులాలకు చెందిన 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ డి.మాధవిలత తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష వచ్చే నెల 11 న వుంటుందని, మెరిట్, రిజర్వేషన్ల ఆధారంగా విద్యార్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు.

ప్రజా పాలనలో దరఖాస్తు చేసిన సర్పంచ్

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం 6 గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కందకట్ల రవి తన దరఖాస్తు ఫారాన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం అంగన్వాడి కార్యకర్తకు అందజేశారు. అభయ హస్తం గ్యారెంటీ ఆరు పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తాం

- అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి అర్హులందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ పరిధిలోని వీకర్స్ కాలనీలో ఏర్పాటుచేసిన ప్రజా



పాలన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6 గ్యారంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. లబ్దిదారులు దరఖాస్తు చేసుకునే క్రమంలో ఎవరికి డబ్బులు ఇవ్వవద్దని కోరారు. అదేవిధంగా డాటా ఎంట్రీ ఆపరేటర్లు తమకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేసే క్రమంలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 19వ డివిజన్ అధ్యక్షుడు దాసరి రాజేష్, నాయకులు భూక్య మోతిలాల్‌నాయక్, మీసాల ప్రకాష్, చిలువేరు శ్రీనివాస్, కూచన రవీందర్‌లు పాల్గొన్నారు.

పేదల వైద్యానికి ప్రాధాన్యత

పేద ప్రజల వైద్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. వరంగల్ జిల్లా సంగెం మండలం మొండ్రాయికి చెందిన వీరగోని సుమలత (30) గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని సుమలత కుటుంబ సభ్యులు విషయాన్ని మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి కొండ సురేఖ వెంటనే సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి సమస్య తీవ్రతను తెలియజేసి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.2.5 లక్షలు మంజూరు చేయించిన మంత్రి కొండా సురేఖ సంబంధిత పత్రాలను శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమానికి హాజరైన సందర్భంగా సుమలత భర్త మురళికి అందజేశారు.

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ కోసం పోటాపోటీ

- ఉమ్మడి వరంగల్ నుండి ఆశావహులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఎమ్మెల్యే కోటాలో రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఈనెల 29 న జరుగనున్న ఎన్నికలకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ నేతలు పోటీపడుతున్నారు. ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డిలు స్టేషన్‌ఘన్‌పూర్, హుజురాబాద్ నియోజకవర్గాల నుండి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యాక ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేల కోటాలోని ఈ రెండు ఎమ్మెల్సీ పదవులకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి రెండు పార్టీల నుండి నేతలు ఎమ్మెల్సీ పదవిని దక్కించుకోవడానికి తీవ్రంగా పోటీపడుతున్నారు.

ఎమ్మెల్యే కోటాలో రెండు ఎమ్మెల్సీ పదవులకు ఎన్నికలు జరగాల్సి వుండగా, ఈ పదవులను దక్కించుకోవడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు తీవ్రంగా పోటీపడుతున్నారు. ఇటీవలి శాసనసభ ఎన్నికల్లో పార్టీ టికెట్ దక్కని నేతలు, ఓడిపోయిన నేతలతలతోపాటు సీనియర్ నేతలు ఎమ్మెల్సీ పదవి కోసం పార్టీ రాష్ట్ర నాయకత్వంతో మంతనాలు సాగిస్తున్నారు. శాసనసభ ఎన్నికల్లో ఓడిపోయిన నేతలు సైతం వారికి వున్న పరపతిని బట్టి ఎమ్మెల్సీ పదవి కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ ఎమ్మెల్సీ పదవి కోసం అటు కాంగ్రెస్, ఇటు బిఆర్ఎస్ నేతలు లాబీయింగ్ చేస్తున్నారు.

కాంగ్రెస్‌లో పోటాపోటీ..

ఎమ్మెల్యేల కోటాలోని 2 ఎమ్మెల్సీ పదవుల్లో ఒక పదవి కాంగ్రెస్‌కు, మరొకటి బిఆర్ఎస్‌కు దక్కే అవకాశముంది. ఈ రెండు పార్టీలు ఒక్కో నామినేషన్ వేస్తే ఏకగ్రీవంగా ఎన్నిక జరగనుంది. నామినేషన్లు ఇద్దరి కంటే ఎక్కువ మంది వేస్తే మాత్రం పోలింగ్ జరిగే అవకాశముంటుంది. ఇదిలావుంటే ఈఒక్క ఎమ్మెల్సీ పోస్టుకోసం కాంగ్రెస్‌లో తీవ్ర పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీలో ఇటీవల శాసనసభ ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్‌లో పోటీ చేసి ఓడిపోయిన షబ్బీర్ అలీ, నాంపల్లిలో ఓడిపోయిన ఫిరోజ్‌ఖాన్, ముషీరాబాద్‌లో ఓడిపోయిన అంజన్‌కుమార్‌యాదవ్, సంగారెడ్డిలో ఓడిపోయిన జగ్గారెడ్డి, ఎల్బీనగర్‌లో పోటీ చేసి ఓడిపోయిన మధుయాష్కీతో పాటు సీనియర్ నేతలుజానారెడ్డి, చిన్నారెడ్డి, మహేశ్‌కు మార్ గౌడ్‌లతోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్‌నాశించి భంగపడ్డ ఇనుగాల వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్సీ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వర్ధన్నపేటలో కాంగ్రెస్ టికెట్‌నాశించి భంగపడ్డ నమిండ్ల శ్రీనివాస్, వరంగల్ పశ్చిమలో పార్టీ టికెట్‌నాశించి భంగపడ్డ జంగా రాఘవరెడ్డి ఎమ్మెల్సీ కోసం ప్రయత్నించే అవకాశం లేకపోలేదు. ఇందులో 'ఇనుగాల' పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేయడం గమనార్హం.

బీఆర్ఎస్‌లోనూ..

బిఆర్ఎస్ నేతలుసైతం ఎమ్మెల్సీ పదవి కోసం పోటీపడుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్టేషన్‌ఘన్ పూర్, జనగామ నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలైన డాక్టర్ తాటికొండ రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిలకు తాజా ఎన్నికల్లో పార్టీ టికెట్ దక్కలేదు. వీరిద్దరూ ఎమ్మెల్సీ పదవిని ఆశిస్తున్నారు. వీరిద్దరే కాకుండా పాలకుర్తి నియోజకవర్గంలో ఓడిపోయిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సైతం ఎమ్మెల్సీ పదవిని ఆశిస్తుండడం గమనార్హం.

ప్రజలే పాలకులు... వారి నిర్ణయమే శిరోధార్యం

- ఎన్నికల హామీలను నెరవేర్చటానికే ప్రజా పాలన
- ఇది ప్రజాప్రభుత్వం, దొరల ప్రభుత్వం కాదు
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



నవతెలంగాణ-సంగెం

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే పాలకులని, వారి నిర్ణయం మేరకే ప్రజా ప్రతినిధులు పనిచేయాలని, ఇప్పుడున్న ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం కాబట్టి ప్రజల వద్దకే పాలన కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కాట్రపల్లి, చింతలపల్లి గ్రామాలలో సర్పంచులు పులుగు సాగర్‌రెడ్డి, ఇండ్ల రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని సాహసం కాంగ్రెస్ పార్టీ చేసిందని ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలపై సంతకం చేసి, ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడిగామని మాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆరు గ్యారెంటీల అమలే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమం చేపట్టామని అన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని,అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరుతుం దని, అపోహలకు గురికావద్దని అన్నారు. 16కోట్ల మిగులు బడ్జెట్‌తో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం గత పాలకుల అసమర్ధ పాలన వల్ల నేడు 7 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మారిందందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను 100 రోజులలో నెరవేర్చేందుకు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. అభయహస్తం పథకాలకు స్వీకరిస్తున్న దరఖాస్తుల పూరింపుపై ప్రజల్లో నెలకొన్న అపోహలు తొలగించాలని, సమస్యలను నివృత్తి చేస్తూ దరఖాస్తు స్వీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు.ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే పనిచేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు.

అనంతరం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కౌంటర్‌లను ఎమ్మెల్యే సందర్శించి లబ్ధిదారులకు దరఖాస్తులు అందజేస్తున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు కౌంటర్‌ల వద్దకు స్వయంగా వెళ్లి ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీవో రవికుమార్, తహశీల్దార్ రాజకుమార్, ఏఓ చట్ల యాకయ్య, ఎంపీటీసీలు గాయపు ప్రచూర్ణభాస్కర్‌రెడ్డి, బొమ్మ పావని యుగంధర్, ఉపసర్పంచ్‌లు రజిత, రాధిక, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాధవరెడ్డి, జిల్లా నాయకులు మందాటి లక్ష్మారెడ్డి, కట్టయ్య, పాషా, జనగాం రమేష్, హైకోర్టు న్యాయవాది తీగలరాజేష్, యువనాయకులు మెట్టుపల్లి రమేష్, మేకల అనిల్, వల్లెపు కుమార్, గుగులోతు రమేష్ నాయక్, సంధ్యారాణి, ఉమా పాల్గొన్నారు.

భూ కబ్జాలపై అధికారుల పకడ్బందీ చర్యలేవి ?

నవతెలంగాణ-మట్టెవాడ

ఎస్సారెస్పీ స్థలాలు యదేచ్ఛగా కబ్జాలు చేసి వాణిజ్య కేంద్రాలకు నిలయంగా తయారు చేస్తున్నారని 'నవ తెలంగాణ'లో ఈనెల 1న ప్రచురితమైన కథనంపై అధికారులు కంటి తుడుపు చర్యలు చేపట్టారే తప్ప పకడ్బందీ చర్యలు చేపట్టిన దాఖలాలు కనిపించడం లేదు. పెద్దమ్మ గడ్డ నుండి డిఎంహెచ్వో ఆఫీస్‌కి వెళ్లే ఎస్సారెస్పీ ప్రధాన కాలువపై కబ్జాదారులు మట్టితో నింపి డోజర్ల సహాయంతో చదును చేసి వ్యాపార కేంద్రాలను ఏర్పాటు చేసుకుని ఏకంగా కార్యాలయాల ద్వారా వ్యాపార నిర్వహణలు చేస్తున్నారని కథనం ద్వారా వివరించినప్పటికీ ఇరిగేషన్ అధికారులు కఠినమైన చర్యలకు పూనుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. కేవలం వ్యాపార నిర్వహకులకు మాటలతో చెప్పి చట్టపరమైన చర్యలకు పూనుకోకపోవడంపై స్థానిక ప్రజలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. విగ్రహ తయారీలు, ఇసుక లారీల అడ్డాలు, భారీ క్రేన్ల అడ్డాలు మొరం డంప్పుల కేంద్రాలకు నిలయాలుగా ఎస్సారెస్పీ స్థలాలు మారుతున్న అధికారులు చర్యలు చేపట్టకపోవడంపై ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి మరెవరు స్థలాలలో వాణిజ్య కేంద్రాలు ఇళ్ల స్థలాలకు కబ్జా చేయకుండా కఠిన చర్యలు చేపట్టాలని కోరుకుంటున్నారు.

ఎస్సారెస్పీ స్థలాల కబ్జాపై పోలీసులను ఆశ్రయించాం : ఇరిగేషన్ ఏఈఈ కిషోర్

వార్తా పత్రికలో వచ్చిన కథనంపై స్పందించి విచారణ చేపట్టం. కథనంలో వచ్చినట్లుగా డీఎంహెచ్వో ఆఫీస్ ప్రాంతంలో వాణిజ్య కేంద్రాలకు మట్టితో నింపి ఇసుక లారీలు, భారీ క్రేన్లు, విగ్రహాల తయారీకి , అడ్డాలను తయారు చేసి వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లుగా గుర్తించాం వీటిపై మట్టెవాడ పోలీసులకు ఫిర్యాదు చేసి పోలీసుల ద్వారా హెచ్చరించాం. వారు ఖాళీచేయని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుని ఎస్సాస్పీ స్థలాలను ఖాళీ చేయిస్తాం.

అభయహస్తం దరఖాస్తుల కంప్యూటరీకరణ మొదలు



నవతెలంగాణ-గీసుగొండ

మండలములోని 21 గ్రామాల్లో గత నెల 28 నుండి ప్రారంభమైన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ నేటితో ముగియ నుండగా, స్వీకరించిన దరఖాస్తులను కంప్యూటరీకరణ చేయుటకు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఎంపిడిఓ నాగంపల్లి వీరేశం తెలిపారు. మండలంలో మొత్తం 10571 దరఖాస్తు ఫారాలు పంపిణీ చేయగా 8580దరఖాస్తులను అధికారులు స్వీకరించినట్లు తెలిపారు. కార్యాలయంలో ఆపరేటర్లు చేస్తున్న కంప్యూటరికరణ విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈనెల 17 వరకు ధరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో దరఖాస్తుదారుల ఆధార్ కార్డు, రేషన్‌కార్డు నెంబర్, వారి కుటుంబ సభ్యుల వివరాలు, వారు దరఖాస్తు చేసుకున్న పథకాలకు సంబంధించిన వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా కట్టుదిట్టంగా నమోదు చెయ్యాలని అన్నారు.ప్రజా పాలన దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేసే సమయంలో దరఖాస్తుదారుల వివరాలు అసంపూర్ణంగా ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, దరఖాస్తుదారుల నుంచి అసంపూర్ణంగా ఉన్న సమాచారం సేకరించి వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తులను తిరస్కరించడానికి వీలులేదని అన్నారు.

డాటా ఎంట్రీ ఆపరేటర్స్ దరఖాస్తుదారుని వివరాలను ఆన్లైన్లో ఎంటర్ చేసిన అనంతరం దరఖాస్తుదారుల ఫారాలను తిరిగి సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి లేదా పంచాయతీ కార్యాలయంలో అప్పజెప్పాలని సూచించారు. దరఖాస్తు విషయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లు తప్పుగా నమోదు చేస్తే కఠిన చర్యలు తప్పవని అని అన్నారు.

చంద్రయ్యపల్లిలో వైద్య శిబిరం

మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో రిలీఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో డాక్టర్ సునీత,వేణు,స్పందన బీపీ,షుగర్,గుండె సంబంధించిన పరీక్షలు నిర్వహించారు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు, ఈ సందర్భంగా సర్పంచ్ ఆకుల స్రవంతి రుద్ర ప్రసాద్ మాట్లాడుతూ దిలీప్ మల్టీస్పెషాల్టి హాస్పిటల్ వారికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోవిజయ,సంపత్,కళ్యాణ్ , పల్లికొండ ఐలయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మదర్ ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండలోని 11వ డివిజన్ లో భద్రకాళి దేవస్థానంలో మదర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మోటె చిరంజీవి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ కవులకు, రచయితలకు, న్యాయవాదులకు, డాక్టర్లకు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు, రైతులకు, సైనికులకు, ఇతర రంగాలలో ప్రతిభ ఉన్నటువంటి వారికి ఎన్నో అవార్డులను ఇస్తూ, వారిని ప్రోత్సహిస్తున్న మదర్ ఫౌండేషన్ సంగీత,సాహిత్య, సామాజిక మరియు స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలు అందరికీ ఉపయోగపడుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా మదర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మోటె చిరంజీవిని అభినందించారు. కార్యక్రమంలో నాయకులు పరశురామ్,పులి రజినీకాంత్, ఉడుతల సారంగపాణి, శ్రీకర్, నర్సింగ్, జాగృతి శ్రీకాంత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆరు మాసాల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం



నవతెలంగాణ-పరకాల

రాష్ట్రంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఆరు మాసాల్లో ఆరు గారంటీలను తప్పకుండా అమలు చేసి తీరుతామని మండల ఎస్సీసెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమం కొనసాగుతుండగా పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటితో ప్రజా పాలన కార్యక్రమం 6గ్యారంటీల అమలుకు చివరి రోజు అని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినిగం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెల కూడా కాలేదు ప్రతిపక్షాలకు ఉలిక్కిపాటు ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి హర్షించాలి తప్ప ప్రశ్నిస్తే ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇనుగాల రమేష్, రవి, రామ్మూర్తి, సతీష్‌లు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రజాపాలన

- మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-వరంగల్

ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టడం జరిగిందని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ పేర్కొన్నారు. శుక్రవారం జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధి కారులతో కలిసి వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 12వ డివిజన్ దేశాయిపేటలోని షాదిఖానాలో, 19వ డివిజన్ వివర్స్ సెక్షన్ కాలనీ, చింతల్‌లోని జమాతే ఇస్లామీ హింద్ భవనంలో, 34 వ డివిజన్‌లోని భూపేష్‌నగర్ శివనగర్ ప్రాం తాల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను మంత్రి సురేఖ సందర్శించి, అధికారులు, సిబ్బంది స్వీకరిస్తున్న దరకాస్తులను తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తున్నదని, ఇప్పటివరకు వరంగల్ తూర్పు నియో జకవర్గంలో దాదాపు 90శాతం దరఖాస్తు స్వీకరించడం జరిగిందని తెలిపారు. క్రమ పద్ధతిలో ప్రజలకు ప్రజాపాలన దరఖాస్తులు అందుతున్నాయని, ప్రభుత్వ అధికారులు తోడ్పడు అభినందనీయమని చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల కు పాలకుల లాగా కాకుండా సేవకులు వలే పని చేస్తున్నామని అన్నారు. నిరుపేదలసంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

నిరుపేదలకు మధ్యతరగతి వారికి కావ లసిన కనీస అవసరాలు తీర్చాలనే సదుద్దే శంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంట నే ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రగతి భవన్లో ప్రజల నుండి వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నారని, ప్రజల సమస్యలను దష్టిలో పెట్టుకుని ప్రభుత్వమే ప్రజల దగ్గరకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని పరి ష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజాపాలన కార్యక్రమం మనజిల్లాలో పగడ్బందీగా కొనసాగుతుందన్నారు.



జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమంపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షించి సమర్థవంతంగా నిర్వ హించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. 12 వ డివిజన్ 3736 ఇల్లు ఉంటే గురువారం వరకు 3310 అప్లికేషన్స్ వచ్చాయని, భారీస్పందన వచ్చింది అనిఅన్నారు. వాళ్లకి ఏమీ అవసరాలు ఉన్నాయనేది మూడు నాలుగు అప్లికేషన్లు పరిశీలించానని, చాలా పద్ధతి ప్రకారం పకడ్బందీగా ఆర్పీలు వాలంటీర్స్ వాటిని నింపి కౌంటర్ దగ్గరికి పంపించడం జరుగుతుంది అధికారులు పరిశీలించి వాళ్ళకు రిసిప్ట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దీన్నిచులకనగా చేస్తూ బీఆర్ఎస్ వాళ్లు మాట్లాడడం తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ప్రజా పాలన అనే కార్యక్రమాన్ని గడీలదొరల పాలన విముక్తి కలిగి ప్రజల వద్దకే అధికారులు వచ్చే విధముగా ఈ కార్యక్రమాన్ని తీసుకుంటున్నామని మొదట ప్రజావాణి అనేది కార్యక్రమాన్ని ప్రగతిభవన్లో పెట్టినప్పుడు వేలాదిమంది మారుమూల ప్రాంతాల నుంచి అక్కడికి నైట్ వచ్చి పడుకొని అప్లికేషన్ల ఇచ్చారు. ముఖ్యమంత్రి ఈ విధంగా వాళ్లను ఇబ్బంది పెట్టడం కంటే మనమే ప్రజల వద్దకు వెళ్లి ఆరు గ్యారెంటీ ల మీద అప్లికేషన్లు తీసుకావాలని ఒకమంచి నూతన ప్రయోగం చేసి ప్రజలలోకి అధికా రులను పంపి అప్లికేషన్లు తీసుకుంటుంటే బీఆర్ఎ స్ పార్టీ వాళ్లు 420 గ్యారంటీలు అని విడుదల చేసిందని, 10 ఏళ్లు ఉండి ఒక ఇల్లు ఇవ్వలేదు ఒక ఉద్యోగం ఇవ్వలేదు రేషన్ కార్డు ఇవ్వలేదని అన్నా రు.

బీఆర్ ఎస్ ఇచ్చిన హామీ లన్నీ కూడా బూట కపు హామీలు ఇచ్చినారు. మమ్మల్ని అమలు కానీ హామీలను అంటున్నారని మండి పడ్డారు. అన్నీ కూడా అమలయే హామీలను మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని, 6 గ్యారంటీ లను సోనియా గాంధీ తో చెప్పించామని అన్నారు.

ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయ కులు అయుబ్,బొట్ల ప్రసాద, నూతన్, నియోజక వర్గ ప్రత్యేక అధికారి కష్టారెడ్డి, ఈఈ శ్రీనివాస్, రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటరీకరణ పకడ్బంధీగా చేయాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారెంటీల పథకాల దరకాస్తుల కంప్యూటీకరణ పక్కడ్బందీ గా చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ సమావేశ మందిరంలో వరంగల్ జిల్లాలోని ఎంపీడీవో కార్యాలయాల డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, మీసేవ కేంద్రాల డేటాఎంట్రీ ఆపరేటర్లకు గ్యారంటీల ప థకాలపై జరిగిన ఆన్లైన్ డేటా ఎంట్రీ శిక్షణ కార్యక్ర మంలో కలెక్టర్ పాల్గొని పటిష్టంగా నిర్వహించాల్సిందిగా తెలిపారు.అభయ హస్తం ఐదు గ్యారంటీల ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు అందిం చిన దరఖాస్తులను ఆన్‌లైన్ డేటా ఎంట్రీ చేయుటకు గాను జిల్లాలోని మండలాల ఎంపీడీవో కార్యాలయం, మీసేవ కేంద్రాల డేటా ఎంట్రీ ఆపరేటర్లను మూడు సెక్షన్లుగా విభజించి జిల్లా పరిషత్ , డిఆర్డి ఓ కలెక్టర్ కార్యాలయాల్లో శిక్షణా కార్యక్రమం ద్వా రా సుదీర్ఘంగా వివరించడం జరిగిందని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ పథకాలపై సమర్పించిన దర ఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, డేటా ఎంట్రీకి సంబంధించి ఆపరేటర్లకు లాగిన్, పాస్వర్డ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫిజికల్ ఫామ్ కి ఆన్లైన్ డేటా కు తేడా వస్తే తప్పని సరిగా డేటా ఎంట్రీ ఆపరేటర్ బాధ్యత వహించాలని అన్నారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ నెంబర్స్ నమోదు చేసినప్పుడు సరిచూ సుకోవాలని చెప్పారు. తప్పుడు నమోదుకు తావులేకుండా చూసుకోవాలన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కు ఆన్లైన్ నమోదు విషయంలో పంచా యతీ సెక్రెటరీ, బిల్‌కలెక్టర్లు సహకరిస్తారని నిర్దేశించిన లక్ష్యాన్ని సకాలంలో నమోదు చేయా లన్నారు. ఎటువంటి సమస్యలకు తావు లేకుండా ఎప్పటికప్పుడుపై అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ ప్రభు త్వ పథకాల అమలులో ప్రజలకు వారధిలా పని చేయాలని చెప్పారు. అంతకుముందు ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేయుప్రక్రియను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి జీవరత్నం, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, పశుసంవర్ధక శాఖ జెడి బాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేరుకే పెద్ద మండలం - సౌకర్యాలు శూన్యం

ఆధార్ సెంటర్ లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు

నవతెలంగాణ-ఆత్మకూరు

పేరుకే పెద్ద మండలం...కానీ సౌకర్యాలు మాత్రంశూన్యం. హనుమకొండ జిల్లాలోని ఆత్మకూరు మండలం పరిస్థితి గత రెండేళ్లుగా మండలంలో ఆధార్‌నమోదు కేంద్రం లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో మండలంలో ఆధార్ కేంద్రం నిర్వహించిన వ్యక్తి మృతి చెందడంతో ఆ సెంటర్ మూతపడింది. అప్పటి నుండి మండలంలో ఆధార్ సెంటర్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేరుకే ఆత్మకూర్ పెద్ద మండలం అని సౌకర్యం మాత్రం లేవని ప్రజలు బాహాటంగానే అంటున్నారు. కుటుంబంలో ఎవరికి ఏ ఒక్కరికి ఆధార్‌కార్డులో మార్పులు చేర్పులు చేసుకోవాలంటే వరంగల్ జిల్లా కేంద్రానికి లేదా పరకాలకు వెళ్లి అక్కడ రోజంతా ఉండే దుస్థితి ఏర్పడిందని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి దృష్టి సారించి ఆత్మకూరు మండలంలో వెంటనే ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు అయ్యేల తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో దామెరవాసి మృతి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని దామెర గ్రామానికి చెందిన పైండ్ల జైపాల్ రెడ్డి (55) శుక్రవారం ఉదయం సిద్ధిపేటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో టాటా ఏసీ ఢీకొని అక్కడికక్కడే మతిచెందారు. కుటుంబ సభ్యులు, స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం దామెరకు చెందిన పైండ్ల జైపాల్ రెడ్డి కుటుంబ సమస్యలు, భూత గదాలపై తన సొంత భూమిని విడిచిపెట్టి, 10నెలల క్రితం సిద్ధిపేట శివారులో కౌలుకు భూమి చేస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం దామెరకు వచ్చి పనులు చేసుకొని శుక్రవారం ఉదయం తిరుగు ప్రయాణం కాగా రోడ్డు ప్రమాదం జరిగి మతి చెందినట్లు తెలిపారు. మతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

మహంకాళి మాత స్వాగత తోరణం ప్రారంభం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తి గ్రామానికి చెందిన విక్టరీ యూత్ అధ్యక్షులు బొమ్మకంటి శ్రీకాంత్ అతని భార్య ప్రియాంక జ్ఞాపకార్థం మహంకాళి మాత దేవాలయం స్వాగత తోరణాన్ని నిర్మించారు. శుక్రవారం ఆత్మకూరు ఏఎంసి వైస్ చైర్మన్ గజ్జి విష్ణు, నాగర్జున స్కూల్ కరస్పాండెంట్ గుర్రం అశోక్ స్థానిక సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య స్వాగత తోరణాన్ని ప్రారంభించారు. ముందుగా ప్రియాంక చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రియాంక జ్ఞాపకార్థం రాజేందర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, ప్రయాణికుల సౌకర్యార్థం బస్‌స్టాప్ నిర్మాణం, ప్రస్తుతం స్వాగత తోరణం ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమనీ అన్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బత్తిని రజని సత్యనారాయణ, ఉప సర్పంచ్ సురేష్, వార్డు సభ్యులు రాజు, సుభద్ర రాజేందర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పోశాలు, యాదగిరి, నరేష్, సురేష్, ఉమ్మడి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేణు, అర్చకులు వాసుదేవా మూర్తి తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశానికి నిర్వహించే ఎంట్రెన్స్ పరీక్షకు దరఖాస్తు ప్రక్రియ నేటి తో ముగుస్తుందని, ఆసక్తిగల విద్యార్థుల తల్లిదండ్రులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీటీసీ, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గురువారం గురుకుల పాఠశాల ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఆన్లైన్లో దరఖాస్తు చేయని అభ్యర్థులు ఎవరైనా ఉంటే తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందగట్ల రవి, నాయకులు ముక్కెర ప్రేమ్సాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గెలిపించిన ప్రతీ కార్యకర్తకు రుణపడి ఉంటా

- రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

గెలిపించిన ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టి దాచుకుంటా అని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి వచ్చి స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి, కార్యకర్తలతో ర్యాలీతో స్థానిక ఎస్ ఎం ఆర్‌గార్డెన్లో సమావేశం ఏర్పాటు చేశారు. వివిధ గ్రామల సమస్యలను కాగితం రూపంలో రాసివ్వాలని ఆయన తెలపడంతో, 19 గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు అధ్యక్షులు ఉపాధ్యక్షులు రాతపూర్వక రాసిచ్చినట్లు వారు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి తప్పకుండా వస్తానని ఎలక్షన్ల లో తిరిగినట్టు ప్రతి గ్రామ గ్రామాన తిరుగుతానని సమస్యలు తెలుసుకుంటానని తెలిపారు. ప్రధానమైన సమస్యల దష్టికి రాగా, సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు. గోదావరి జలాలు తోపాటు, ఇతర ప్రధాన సమస్యలపై దష్టి సారించాలని ఆయన అన్నారు. గ్రామాలలో ఉన్న సమస్యలు ఉన్నప్పటికీ, తెలంగాణ వచ్చాక తెలంగాణ రాష్ట్రము అప్పులకుపైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో జీతాలు ఇవ్వలేని స్థితిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీసిందనీ, వేల కోట్లు అప్పు తీర్చడంలో కష్టతరమని, రాబోయే రోజుల్లో పరిస్థితులు తీవ్ర స్థాయి లో ఉంటాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పు లక్షల కోట్లు వధా అయిపోయాయని, బంగారు తెలంగాణలో సాధించింది శూన్యమని అన్నారు. నాకు ఓటు వేసిన ప్రజలకు కార్యకర్తలకు రుణపడి ఉంటానని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షుడు సంతాజి, రమణారెడ్డి, డాక్టర్ ప్రభాకర్, గోలి రాజేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శులు గూడెల్లి నవీన్ కుమార్, గొర్రె మహేందర్, కిసాన్ సెల్ అధ్యక్షులు పెండ్యాల తిరుపతి, డాక్టర్ రామకృష్ణ, రమేష్, తోకల శ్రీనివాస్, అనిల్‌కుమార్, వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

గెలిచినా ఓడినా ప్రజలతోనే ఉంటా

- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని గెలుపునకు పొంగిపోనని, ఓటమికి కృంగిపోనని గెలిచినా, ఓడినా ప్రజలతోనే ఉంటానని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు ప్రజల మధ్యనే ఉన్నానని ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల మధ్యే ఉంటానని ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమానికి నిరంతరం పాటుపడతానని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి గెలుపోటములు కొత్త కాదని పార్టీ శ్రేణులకు, ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.పార్టీ బలోపేతానికి పార్టీ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా కృషి చేస్తానని అన్నారు. రాబోయే వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నెల 10న వరంగల్ పార్లమెంటరీ సమావేశం జరుగుతుందని ప్రతి డివిజన్ నుంచి ముగ్గురు చొప్పున కార్యకర్తలను ఎంపిక చేస్తామని అన్నారు. అమలు కాని హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా గత ప్రభుత్వం పై విమర్శలు మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో కూడా మాజీ చైర్మన్లు సుందర్రాజు యాదవ్, మర్రి యాదవ రెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ జనార్దన్ గౌడ్, కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తా


- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో గురువారం స్థానిక సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సత్యనారాయణరావు పాల్గొని లబ్దిదారులనుండి గ్యారంటీ పథకాల దరఖా స్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చేందుకు ముందుకు సాగుతుందన్నారు. 6 గ్యారంటీల పథకంలో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. మిగతా పథకాలను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చిందన్నారు. ఈ మేరకు అధికారులు ప్రజల వద్దకు వెళ్లి గ్రామగ్రామాన ఆరు గ్యారంటీల పథకం దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని చెప్పారు. ఈ పథకాలతో పేదలందరికీ తగు న్యాయం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో వికలాంగులకు రూ.6వేలు పింఛన్, మహిళలకు రూ.2,500, రైతు బంధు రూ.15,000 అందించడం జరుగుతుందన్నారు. వడ్ల కొనుగోళ్లలోనూ అవినీతిని అరికట్టి, రైతుల వద్ద ఎలాంటి దోపిడీ లేకుండా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ధరణిని రద్దుచేసి, భూమాత అందుబాటులోకి తేవడం జరుగుతుందని, అర్హులైన రైతులకు పట్టాలు అందజేసి, రైతుబంధు, రైతు భీమా వర్తించేలా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ దవఖానాల్లో మెరుగైన వైద్యం అందించేందుకు కృషిచేస్తానని ఆయన చెప్పారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన నలుగురికి కల్యాణలక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్, తహసిల్దార్ సుభాషిని, ఏట గంగా జమున, పరకాల ఏఎంసి మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్‌రెడ్డి మాజీ జెడ్పీటీసీ చల్లా చక్రపాణి, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కోరం లేక మండల సభ వాయిదా



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేసినట్లు ఇన్చార్జి ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం జరగాల్సి ఉండగా కేవలం శాయంపేట, పత్తిపాక ఎంపీటీసీలు బాసాని చంద్రప్రకాష్, గజ్జి ఐలయ్య తోపాటు, ఆరుగురు సర్పంచులు, మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్, తహసిల్దార్ సుభాషిని తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. మండల సభకు కేవలం ఇద్దరు ఎంపీటీసీలు హాజరు కావడంతో కోరంలేక వాయిదా వేసినట్లు ప్రకటించారు. మరల అతి త్వరలో మండల సభ తేదీని ప్రకటించి నిర్వహించనున్నట్లు తెలిపారు.

మంత్రిని కలిసిన మండల నాయకులు



నవతెలంగాణ-గీసుగొండ

రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి సీతక్కను ములు గు హెడ్ క్వార్టర్స్‌లో కలిసి శాలువ కప్పి పుష్ప గుచ్ఛం ఇచ్చి గీసుకొండ మండల అధ్యక్షులు శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఆరుకట్ల సాయి, మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎండి.పాషా, రమేష్, నరేష్‌లు నూతన సం వత్సర శుభాకాంక్షలు తెలిపిన ఉన్నారు.

ఎమ్మెల్యేను కలసిన సెర్ప్ సిసి గోలి కొమురయ్య



నవతెలంగాణ-వర్ధన్నపేట

ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో వర్ధన్నపేట నూతన ఎమ్మె ల్యేగా విజయం సాధించిన కె ఆర్ నాగరాజును శుక్రవారం నల్లబెల్లిలో సెర్ప్ సిసి గోలి కొమురయ్య మర్యా దపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ సర్పంచ్ తాటికాయల ఆనందం సీనియర్ కాంగ్రెస్ నాయకులు కమ్మగాని ప్రభాకర్ గౌడ్, పోలిసాని దేవేందర్రావు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిర్రు రాజు, గ్రామపార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్, బిర్రు సురేష్, బిర్రు భాస్కర్, జక్కి గోపాల్, సాయి, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

కేయూలో అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలి : పీడీఎస్‌యూ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీలో లంచం తీసుకుంటూ పట్టుబడిన కేయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్(ఏ.ఆర్) కిష్టయ్యను ఉద్యోగం నుంచి తొలగించి, కేయూ లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహరావు డిమాండ్ చేశారు.శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు పి డి ఎస్ యు ఆధ్వర్యంలో కేయూలో అవినీతి లంచగొండు అధికారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ కాకతీయయూనివర్సిటీలో గత కొంతకాలంగా అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని, ఒకే వ్యక్తికి మూడు నాలుగు పరిపాలన పదవులు కట్టబెట్టడంతో అవినీతి పెరిగిపోతున్నదని అన్నారు. గత మూడేళ్లుగా అభివృద్ధి, హాస్టల్ నిర్వహణ, ట్యూషన్ ఫీజులు ఇతర రుసుముల స్వీకరణ లో కొంత మంది యూనివర్సిటీ అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ సమగ్ర విచారణ జరిపి అరికట్టడంలో గత ప్రభుత్వం విఫలమైందని గుర్తు చేశారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి రిటైర్డ్ అయిన ప్రొఫెసర్ల పరిపాలన పదవులు రద్దు చేయాలని,గతంలో పెంచిన ఫీజులపై, హాస్టల్ నిర్వహణలో, అభివృద్ధిపేరిట జరుగుతున్న అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, యూనివర్సిటీలో ఏ ఆర్ కిష్టయ్య లంచం ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేయు విసి, రిజిస్ట్రార్‌లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ కేయూ నాయకులు అశోక్, రమేష్, శ్రీను, పద్వి, రాజ్ కుమార్, శంకర్, గౌతం, శేఖర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి కొండ సురేఖను కలిసిన రమేష్ గౌడ్



నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖను మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నలమాస రమేష్ గౌడ్ శుక్రవారం హైదరాబాదులో వేల మంత్రి నివాసంలో పుష్పగుచ్ఛం అందజేసి 2024 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. పాలకుర్తి మండలంలో ఆలయాల అభివృద్ధితో పాటు ధూప దీప నైవేద్యాల ద్వారా పేద అర్చకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి సురేఖను కోరారు.

మండల సర్వ సభ్య సమావేశం వాయిదా



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదాపడింది. శుక్రవారం ఎంపీపీ కందుల రేఖాగట్టయ్య అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం ప్రారంభంలో మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలులో జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి అకాల మరణానికి సంతాపంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల సర్వసభ్య సమావేశం వాయిదా వేశారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి,ఎంపిటిసి గండి విజయలక్ష్మి, బెల్లపు వెంకటస్వామి, గన్ను నర్సింహులు, బూర్ల లతా శంకర్, పురుమాని రజాక్, సర్పంచులు బూర్ల విష్ణు, అనుమాల మల్లేశం, శ్రీలత, కో ఆప్షన్ సభ్యులు మైబు పాషా, అధికారులు పాల్గొన్నారు.

ప్రతీ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

- ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అహల్య, షబానాలు



నవతెలంగాణ-జనగామ

జిల్లాలోని ప్రతి మారుమూల గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇరి అహల్య, ఎండి షబానాలు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం సంతోషకరమన్నారు. కానీ గ్రామీణ ప్రాంతంలోని మహిళలు ఈ సౌకర్యం పొందడం లేదన్నారు. జిల్లాల్లో ఆర్టీసీ బస్సులు వెళ్లని గ్రామాలు చాలా ఉన్నాయన్నారు. హైవే రోడ్ల పైన మాత్రమే బస్సులు ఆపుతున్నారని గ్రామీణ ప్రాంతాల్లో ఆ పరిస్థితి కనబడడం లేదన్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థినిలు ఇబ్బంది పడుతున్నారన్నారు. అదనపు బస్సులను కేటాయించాలని డిమాండ్ చేశారు. 500 గ్యాస్ సిలిండర్, ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు వర్తించదనడం సరైంది కాదన్నారు.గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతి కుటుంబానికి 500 రూపాయలకే అందించాలి అని డిమాండ్ చేశారు.డ్వాక్రా పొదుపు గ్రూపులో సభ్యులు నుండి గతంలో అభయ హస్తం డబ్బులు కట్టించుకున్నారు అని, వారికి డబ్బులు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. అభయహస్తం ప్రజా పాలన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన ప్రతీ కుటుంబానికి 5 గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా రేషన్ కార్డు లేని వారికి వెంటనే అందించాలన్నారు.ఈ సమావేశంలో ఐద్వా పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ చీర రజిత, టౌన్ కార్యదర్శి పొన్నాల ఉమా,అధ్యక్షులు కొండ వరలక్ష్మి, నాయకులు బూడిద అంజమ్మ, శ్రీలత, గడ్డం చంద్రకళ, తబస్సుం, బిట్ల లక్ష్మి, మహేశ్వరి పాల్గొన్నారు.

మంత్రి పొన్నంను కలిసిన శరత్‌కుమార్



నవతెలంగాణ-జఫర్‌గడ్

స్టేషన్‌గన్పూర్ నియోజకవర్గ నాయక్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ తాటికాయల శరత్ కుమార్ శుక్రవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మినిస్టర్ పొన్నం ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కలిసిన వారిలో వీరామల్ల సంబారావు,మేకల మల్లేశం, సతీష్, సాంబరావులు ఉన్నారు.

ఏఐసీసీ కార్యదర్శిని కలిసిన ఇందిర



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్‌ఏ. సంపత్ కుమార్‌ను శుక్రవారం టిపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు నియోజక వర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ స్థితిగతులపై చర్చించినట్లు తెలిపారు.

ప్రజా పాలన కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని పడమటి కేశవాపూర్ గ్రామంలో ప్రజా పాలనలో తీసుకుంటున్న ఆర్జీలను శుక్రవారం మండలాభివృద్ధి అధికారి రఘురామకృష్ణ పరిశీలించారు. ఆర్జీలను ఇబ్బందులు కలగకుండా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తాము ప్రభుత్వం నుండి తీసుకోబోయే పథకాలను మాత్రమే ఆర్జీ పత్రంలో నమోదు చేయాలని వెంకట్ గౌడ్ లబ్ధిదారులకు సూచించారు.

ప్రభుత్వ విప్ ఐలయ్యను కలిసిన సర్పంచ్



నవతెలంగాణ-లింగాలఘనపురం

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని అర్‌జిపిఆర్ఎస్ జిల్లా చైర్మన్, లింగాలఘణపురం సర్పంచ్ సాదం విజయ మనోహర్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



జూపల్లి కృష్ణారావు సన్మాన సభకు కళాకారులు తరలిరండి

నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రాష్ట్ర కళాకారుల ఆధ్వర్యంలోఈనెల 8నతెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సన్మాన సభ కార్యక్రమానికి జనగామ జిల్లా నుండి కళాకారులు భారీ సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర నాయకులు గజవెల్లి ప్రతాప్ కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం జనగామ బతుకమ్మకుంటలో సన్నాహక సమావేశం ఎర్పాటు చేసి కళాకారులను సమయాత్త పరిచారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత కళాకారులుగా గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వంలో న్యాయం జరిగేలా కళాకారులు ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందని అని చెప్పారు. సోమవారం హైద్రాబాద్ రవీంద్రభారతిలో ఉదయం 11గంలకు జరిగే సన్మాన కార్యక్రమం జనగామ జిల్లా నుండి కళాకారులు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గజవెల్లి, శివాజీ గుగ్గిల ఎల్లన్న, నక్క లింగన్న, పల్లిట్ల ఉమాపతి, జమదగ్ని, మాచర్ల రమేష్, రాజశేఖర్, వంశి, లావణ్య రేష్మ, కార్తీక్, సునీల్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన సాంబయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఘనపూర్ నియోజకవర్గం రఘునాథపల్లి మండల సీనియర్ రిపోర్టర్ పుల్ల రవి-పద్మ ద్వితీయ కుమారుడి వివాహం నెల్లుట్ల సమీపంలో భ్రమరాంబిక గార్డెన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులు పుల్ల సాయి చరణ్ గౌడ్-అక్షితను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు వరంగల్ పార్లమెంట్ కాంటెస్టెడ్ ఎంపీ దొమ్మటి సాంబయ్య ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ గంగిడి నర్సయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ లింగాల జోగా రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇబ్రహీం పాషా, నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు యువరాజ్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తుల ఆన్లైన్లో నమోదుకు పకడ్బందీ చర్యలు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేసిన ప్రజాపాలన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రజా పాలనలో స్వీకరించిన దరఖాస్తుల డేటా పై వివిధ శాఖలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసేటప్పుడు దరఖాస్తుదారు పేరు, వారు ఏ ఏ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు వివరాలు, దరఖాస్తు పత్రంలో నమోదు చేసిన తదితర సమాచారాన్ని పక్కాగా డేటాగా నమోదు చేయాలని సూచించారు. పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు లేకుండా ఆపరేటర్లు నమోదు చేయాలన్నారు. డిసెంబర్ 28 నుండి జనవరి ఆరో తారీకు వరకు ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందన్నారు. ఈరోజు నుండి డేటా ఎంట్రీ ని ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రజాపాల కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను జనవరి 12వ తేదీన టికి ప్రజాపాలన వెబ్సైట్లో అన్ని వివరాలు నమోదు చేసే విధంగా అధికారులు, ఆపరేటర్లు చలని కోరారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అత్యంత జాగ్రత్తగా సరైన వివరాలతో డేటాను నమోదు చేయాలన్నారు. దరఖాస్తుదారుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి డేటా ఆపరేటర్లు చాలా జాగ్రత్తగా వహించాలన్నారు. దరఖాస్తు ఫారాలను భద్రంగా ఉంచాలన్నారు. హైదరాబాదులో శిక్షణ పొందిన ఆపరేటర్లు ప్రజాపాల కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ఏ విధంగా ప్రజాపాలన వెబ్సైట్లో నమోదు చేయాలని వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా శిక్షణ కార్యక్రమానికి హాజరై హాజరైన ఆపరేటర్లకు వివరించారు. ఈ కార్యక్రమం కోసం జిల్లా అధికారులను ప్రత్యేకంగా నియమించినట్లు, వారు ఎలాంటి పొరపాట్లు జరగకుండా వారు పర్యవేక్షిస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, కలెక్టరేట్ ఈవో రవీందర్, రాంప్రసాద్, ఈ డీఎం దుర్గారావు, ఇతర అధికారులు, జిల్లాలో పనిచేస్తున్న వివిధ శాఖల ఆపరేటర్లు పాల్గొన్నారు.



డాటా ఎంట్రీ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్

జనగామ : ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల వివరాలను తప్పులు లేకుండా కంప్యూటర్‌లో ఎంట్రీ చేయాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య సిబ్బందిని ఆదేశించారు. ప్రజాపాలన,6 గ్యారంటీల దరఖాస్తుల డాటా కంప్యూటరీకరణ చేస్తున్న జనగామ మున్సిపాలిటీ, జనగామ రూరల్‌కు సంబంధించిన ఏర్పాటును క్రీస్తు జ్యోతి కాలేజీలో కలెక్టర్అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్‌తో కలిసిపరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మూడు నియోజకవర్గాలు, (12) మండలాలు, ఒక మున్సిపల్ పరిధిలో ప్రజా పాలన ఆరు గ్యారెంటీల దరఖాస్తులు జిల్లావ్యాప్తంగా స్వీకరిస్తున్నామన్నారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న డాటాను (ప్రజా పాలన ప్రత్యేక వెబ్సైట్లో) నమోదు చేయుటకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు.



బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసేదెప్పుడు..?

- నిత్యం ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు..?

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

ప్రభుత్వం అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినను కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వల్ల నిర్మాణపు పనులు కుంటుపడుతున్నాయి. మండలంలోని తిరుమలగిరి బస్టాండ్ వద్ద గల బ్రిడ్జినిర్మాణం కొరకు సంవత్సరం క్రితం ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి గత బీఆర్ఎస్ ప్రభుత్వము సుమారు 40 లక్షల రూపాయలు మంజూరు చేసింది.గతఆరు నెలల క్రితం బ్రిడ్జి నిర్మాణం పనులు మొదలుపెట్టిన కాంట్రాక్టర్ వర్రే వెంకన్న వర్షాకాలం ముందు స్లాబు లెవల్ వరకు వేసి వదిలిపెట్టారు. బ్రిడ్జిపై ఇరువైపులా కంకర వేయడం వల్ల బ్రిడ్జ్ పై నుండి వెళ్లే వాహనాలు నిత్యం ప్రమాదాలకు గురి అవుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జిని ఆనుకొని తిరుమలగిరి గ్రామానికి వెళ్లే అప్రోచ్ రోడ్డు ఉన్నందున మూలమలుపు వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల కంటే ముందు రెండు నెలల నుంచి పనులు ఆపేశారు. ఎన్నికలు ముగిసి నెల రోజులు దాటుతున్నా ఇంకా పనులు మొదలు పెట్టకపోవడంతో స్థానిక ప్రజలు వాహనదారులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని కాంట్రాక్టర్ ద్వారా వెంటనే బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయాలని వాహనదారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. వివరాల కొరకు 'నవతెలంగాణ'పాలకుర్తి విలేఖరి పిఆర్ డిఈ రామలింగయ్య చారి, కాంట్రాక్టర్ వర్రె వెంకన్నను ఫోన్‌లో సంప్రదించగా సమాధానం రాలేదు.



ప్రమాదాలు జరుగుతున్నాయి :

రాపోలు వెంకటరెడ్డి, వాహనదారుడు, ఇరవెన్ను

బ్రిడ్జ్ పై ఇరువైపులా కంకర వేయడంతో రాత్రిపూట ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాల టైర్లు కూడా దెబ్బతింటున్నాయి. వెంటనే బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని వాహన దారులు కోరుతున్నారు.



బ్రిడ్జి ఎక్కాలంటే భయంగా ఉంది :

కత్తుల జోగయ్య, రైతు, తిరుమలగిరి

తిరుమలగిరి ఊరి నుండి బ్రిడ్జి పై వాహనాలతో ఎక్కాలంటే ముఖ్యంగా ద్విచక్ర వాహనాలతో భయంగాఉంది. బ్రి డ్జిని ఆనుకొని తిరుమలగిరికి పోయేరోడ్డు ఉన్నందున రోడ్డు లెవెల్ సరిగా వేయ కపోవడంతో పగలు రాత్రి తేడా లేకుండా వాహనదారులు ప్రమాదానికి గురవు తున్నారు. అధికారులు తగు చర్యలు తీసుకొని బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి.



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ నాగిరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని రాఘవాపురం, కిష్టాపురం తండా గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎంపీపీ నాగిరెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించి పేదలను ఆదుకోవాలని తెలిపారు. గత పాలనలో జరిగిన గ్రామసభల్లో పేదలను గుర్తించామని అర్హులైన పేదలకే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజలందరూ ప్రజా పాలన ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రజా పాలన గ్రామ సభల్లో రాఘవాపురం సర్పంచ్ సోమ శ్రీను, డిఆర్‌డిఓ పిడి, మండల ప్రత్యేక అధికారి మొగులప్ప, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, ఎంపిఓ రవికుమార్, మహిళా శిశు సంక్షేమ జిల్లా అధికారి జయంతి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగుల ప్రశాంతి, జిల్లా అధికారి కొండల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లింగయ్యతో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ

నవతెలంగాణ-పాలకుర్తి

అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరాగని కుమార స్వామి గౌడ్ లు అన్నారు. శుక్రవారం మండలంలోని రాఘవాపురంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆరు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి పది లక్షలకు పెంచడం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనకు నిదర్శనం అన్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. మాట ఇస్తే కట్టుబడి పని చేయడం కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, అధికారులను ప్రజల వద్దకే పంపి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని, ప్రజలకు మేలు చేయాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమని గత పాలనకు భిన్నంగా రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవపూరం సర్పంచ్ సోమ శ్రీను, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గుగ్గిల్ల ఆది నారాయణ, గూడూరు మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య,ముస్కు శ్రీను, బత్తిని సురేష్,సోమ శ్రీకాంత్, నునావత్ హరి నాయక్,పూజారి ఎల్ల గౌడ్, ఆకుల సైదులు, ముస్కు కోమురెల్లి, బ్రహ్మానందం, నాసం రాజయ్య,రాగం యాకయ్య, గూడూరు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న ప్రజాపాలన

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నేటితో ముగుస్తుందని డిఆర్‌డిఓ పిడి, మండల ప్రత్యేక అధికారి మొగులప్ప తెలిపారు. శుక్రవారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. గ్రామాల్లో జరిగిన ప్రజా పాలన సభల్లో దరఖాస్తులు అందజేయని లబ్ధిదారులు గ్రామాల్లో గల ప్రత్యేక అధికారులకు దరఖాస్తులను అందజేయాలని సూచించారు.

లోక కళ్యాణం కోసమే భవ్య రామ మందిర నిర్మాణం : బేజాడి బీరప్ప

నవతెలంగాణ-బచ్చన్నపేట

లోక కళ్యాణం కోసమే భవ్య రామ మందిర నిర్మాణం చేపట్టడం జరిగిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బేజారి బీరప్ప శుక్రవారం మండలంలోని పోచన్నపేట గ్రామంలో శ్రీ అయోధ్య (రామ జన్మభూమి) శ్రీరాంలాల మందిరంలోని ప్రాణ ప్రతిష్ట పూజిత అక్షింతలను గ్రామ పురవీధుల్లో ఊరేగించి ఇంటింటికి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జనగామ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప మాట్లాడుతూ రాముడు అందరివాడు 500 ఎల్లనాటి కల భవ్య రామ మందిర నిర్మాణం నేడు జరగడం మనందరి అదృష్టం అని అన్నారు. శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని అందరి ఇళ్లల్లో సంతోషాలు వెల్లివిరియాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అయోధ్య రామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్ట్ కమిటీ సభ్యులు ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌లతో పాటు జిల్లా ఆర్ఎస్ఎస్ ప్రచారక్ దొంతుల శేఖర్, బచ్చన్న పేట మండల పార్టీ అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి, రామజన్మభూమి మండల కమిటీ సభ్యుడు నాగేష్, గ్రామ సర్పంచ్ గట్టు మంజుల మల్లేష్, ఎంపీటీసీ అరుణ ఐలయ్య,గ్రామ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కమిటీ సభ్యులు, రామ భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే బలహీన వర్గాల అభివృద్ధి

నవతెలంగాణ-లింగాలఘనపురం

కాంగ్రెస్‌తోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తున్నదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని నవాబుపేట, సిరిపురం గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా గ్రామన్ని సందర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని పోవాలని కోరారు. సిరిపురంలో 590, నవాబుపేటలో 570 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి లత, సర్పంచ్‌లు మర్రి లక్ష్మి భాస్కర్ రెడ్డి, జయరాజేశ్వర్, ఎంపిడివో సురేందర్, తహశీల్దార్ వినయలత, ఎంపిఓ మల్లికార్జున్, వివిధ శాఖ అధికారులు, నాయకులు అనిల్, దీలిప్ రెడ్డి, నరేష్, సంపత్ పాల్గొన్నారు.



కార్యకర్తలను కాపాడుకుంటాం : బీసు హరికృష్ణ

నవతెలంగాణ-పెద్దవంగర

కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన ఈదురు రామచంద్రు (60) వృద్ధాప్యంతో మృతి చెందారు. మృతుడి పార్థివ దేహానికి ఆయన మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్‌తో కలిసి సందర్శించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరికృష్ణ గౌడ్ మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. అధైర్యపడవద్దని కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పాక శ్రీనివాస్, సోంమల్లు, రజినీకాంత్, వల్లపు మహేష్, రామ్ చరణ్, రమేష్, శ్రీను, వెంకన్న, ఆకుతోట వెంకన్న, కుమార్, హరీష్, బాలకృష్ణ, సోమన్న ఉన్నారు.



ఎమ్మెల్యే కడియం శ్రీహరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని లింగాలఘనపూర్ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మండల సర్పంచ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని సర్పంచ్‌ల సమస్యల పట్ల పరిష్కారానికి సహకరించాలని కోరారు.కలిసిన వారిలో నేలపోగుల గ్రామ సర్పంచ్ దుసరి గణపతి, నెల్లుట్ల గ్రామ సర్పంచ్ చిట్ల స్వరూపరాణి భూపాల్ రెడ్డి, గుమ్మడివెళ్లి గ్రామ సర్పంచ్ కత్తుల శ్రీపాల్ రెడ్డి , జీడికల్ గ్రామ సర్పంచ్ పరకాల రాజు, మందొనిగూడెం గ్రామ సర్పంచ్ సత్యనారాయణ, వడిచర్ల గ్రామ సర్పంచ్ కడారి కృష్ణ నాయకులు, కాటం కుమారస్వామి, చౌదరపల్లి పూర్ణచందు, నాయిని సురేందర్ రెడ్డి, తుంగ నాగరాజు, పాక్స్ చైర్మన్ మల్గాం శ్రీశైలం, గవ్వల మల్లేష్, ఎడ్ల రాజు, కేమిడీ యాదగిరి, వెంకటేష్, కొత్తకొండ గంగాధర్, కొమ్మరాజుల నరసింహ్మా, గోరిగే రాజు తదితరులు పాల్గొన్నారు.

12 నుండి ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-పాలకుర్తి

ఈనెల 12 నుండి 14 వరకు యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో పాలకుర్తిలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని యూత్ అధ్యక్షులు ఎడవల్లి సోమేశ్వర్ తెలిపారు. శుక్రవారం మాట్లాడుతూ యువర్ చైతన్య యూత్ పదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో గల జెడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కబడ్డీ పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు ఆధార్‌కార్డు తీసుకురావాలని సూచించారు. క్రీడాకారుడు ఒకే జట్టులో ఆడాలని, మరో జట్టులో ఎందుకు అవకాశం లేదని తెలిపారు. క్రీడాకారులకు భోజన వసతి కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు దాతలసహకారంతో మొదటి బహుమతి 20 వేలు, రెండవ బహుమతి 15 వేలు, మూడవ బహుమతి 10 వేలు, నాలుగవ బహుమతి 8 వేలు, 5వ బహుమతి 6 వేలు, ఆరవ బహుమతి 4 వేలు నగదుతో పాటు ప్రోత్సాకాలను మెమొంటోలను అందజేస్తామని తెలిపారు. బెస్ట్ రైడర్, బెస్ట్ డిఫెండర్, బెస్ట్ ఆల్ రౌండర్‌లకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహకాలను అందజేస్తామన్నారు. క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సందీప్, శ్రీకాంత్, రఘు, నాగరాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులకు సముచిత స్థానం కల్పించాలి

- మాజీ సైనిక ఉద్యోగుల రాష్ట్ర చైర్మన్ కల్నన్ బిక్షపతి



నవతెలంగాణ-పాలకుర్తి

చట్టసభల్లో గత పాలకులు ముదిరాజులకు సముచిత స్థానం కల్పించకపోవడంతో ముదిరాజులు రాజకీయంగా, ఆర్థికంగా వెనకబాటుకు గురయ్యారని, రాబోవు ఎన్నికల్లో ముదిరాజులకు సముచిత స్థానం కల్పించి ప్రాధాన్యత ఇవ్వాలని సైనిక ఉద్యోగుల రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కల్నన్ బిక్షపతి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చేపల వ్యాపారంతో పా టు విదేశీ రవాణాకు మారక ద్రవ్యాల వాడటానికి సంవత్సరానికి దేశంలో లక్ష 70 వేల కోట్లు సంపాదిస్తున్నారని, దేశ సంపదలో భాగస్వాములు అవుతున్నారని తెలి పారు. రాష్ట్రంలో 62 లక్షల జనాభా కలిగి ఉన్న ముదిరాజులను గత పాలకులు విస్మరించి చట్టసభల్లో అవకాశం లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోవు పార్లమెంటు ఎన్నికలతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముదిరాజులకు అవకాశం కల్పించాలని కోరారు. దేశ భద్రత కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కాపాడిన ఘనత సైనికుల దేనని, పార్లమెంటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాజీ సైనిక అధికారులకు అవకాశం ఇవ్వాలని కోరారు.

భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలం కళ్లెం గ్రామానికి చెందిన ఎడ్ల సురేష్ తల్లి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. శుక్రవారం వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపిటిసి గుగ్గిల్ల నర్సయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందించారు.వీరితో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీను, రమేష్, రవి, చంద్రయ్య,



నూతన కలెక్టర్‌ను కలిసిన శ్రీకాంత్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అద్వైత్ కుమార్ సింగ్‌ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందజేసి శాలువాతో సన్మానించి సత్కరించారు. శుక్రవారం కలెక్టరేట్లో బాధ్యతలు స్వీకరించిన కొత్త కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌ను శ్రీకాంత్ రెడ్డి కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేయబోయే అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువచేయాలని మహబూబాబాద్ జిల్లాను అభివృద్ధి చేసేందుకు పూర్తి సహకారం అందించాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

జర్నలిస్టు రాములుకు సహచరుల చేయూత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండలంలోని కోరుకొండపల్లి గ్రామ పత్రికా విలేఖరి కొత్తపల్లి రాములు తల్లి లక్ష్మి(80)గురువారం రాత్రి మృతి చెందారు. రాములు తల్లి మరణ వార్త తెలుసుకున్న భునీలా సమేత వెంకటేశ్వర స్వామి జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్ష్మి అంత్యక్రియలకు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి సహచర విలేఖరికి చేయూతను అందించారు. శుక్రవారం కోరుకొండపల్లిలో లక్ష్మి పార్థివదేహం పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. మాతృ వియోగానికి గురైన రాములను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు, టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండి సంపత్ కుమార్, సొసైటీ ప్రతినిధులు వేల్పుల రాజేశ్వరరావు, గంటా మహేందర్ రెడ్డి, దూది కట్ల రామాచారి, కొండ్రెడ్డి యాకుబ్ రెడ్డి, బండారు మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులను అవగాహనతో ఆన్లైన్ చేపట్టాలి

- **జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజాపాలన దరఖాస్తులను ముందుగా ఒకసారి చదువుకోవాలని పూర్తి అవగాహనతోనే ఆన్లైన్ చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. శుక్రవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో ప్రజా పాలన కార్యక్రమంలో అభయహస్తం పథకాల క్రింద స్వీకరిస్తున్న దరఖాస్తులను ఆన్లైన్ చేపట్టేందుకు అదనపు కలెక్టర్ డేవిడ్ ఆధ్వర్యంలో మాస్టర్ శిక్షకులచే 250 మందికి శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులు ప్రతి ఒక్క దానిపై మాస్టర్ శిక్షకులచే శిక్షకు హాజరైన వారికి వివరిస్తూ అనుమానాలు ఉంటే అడిగి తెలుసుకోవాలని తప్పులు మాత్రం చేయరాదన్నారు. ఆన్లైన్ చేసిన ప్రతి దరఖాస్తుకు నెంబర్ వస్తుందని ఆ నెంబర్‌ను దరఖాస్తుపై నమోదు చేయాలని దరఖాస్తులు సూచించిన సెల్ నెంబర్‌కు కూడా మెసేజ్ వస్తుందన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో అందించిన దరఖాస్తు ఆన్లైన్ అయిన తర్వాత ఏ దశలో ఉందో prajapalana.telangana.gov.in పోర్టల్‌లో తమ సెల్లుకు వచ్చిన మెసేజ్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. ప్రతి దరఖాస్తులు దరఖాస్తుదారుడు ఏవిధంగా సమాచారాన్ని పొందుపరుస్తారో అదే సమాచారాన్ని ఆన్లైన్లో పొందుపరచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మార్పులు, చేర్పులు చేయరాదన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో అందించిన ప్రతి దరఖాస్తుకు ప్రభుత్వ సిబ్బందికి ఐదు రూపాయలు, ప్రైవేట్ సిబ్బందికి 15 రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, నియోజకవర్గ నోడల్ అధికారులు సూర్యనారాయణ, సుధాకర్, సాంకేతిక అధికారులు, 4 మాస్టర్ ట్రైనర్లు, 250 మంది సిబ్బంది పాల్గొన్నారు.



రోజు వారీ దరఖాస్తుల వివరాలు అందించాలి...

రోజువారీగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమ దరఖాస్తు వివరాలను త్వరితగతిన అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశం మందిరంలో ప్రజా పాలన కార్యక్రమం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అనంతరం జిల్లాలో రెండు లక్షల 26 వేల కుటుంబాలనుండి ఒక లక్ష 98 వేల దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు కలెక్టర్ వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణ తీరును వేగవంతంగా చేపట్టి నివేదికలు కూడా అదే రీతిలో అందజేయాలన్నారు. దరఖాస్తులను ఆన్లైన్ చేసేందుకు ఏర్పాట్లను చేపట్టాలని సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ జెడ్పి సీఈవో రమాదేవి సిపిఓ సుబ్బారావు డిఆర్డిఎపిడి సన్యాసయ్య నియోజకవర్గంల నోడల్ అధికారులు సూర్యనారాయణ, సుధాకర్, ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులను గుర్తించడంపై హర్షం

నవతెలంగాణ-బయ్యారం



తెలంగాణ మలి దశ ఉద్యమ కారుల ఫోరమ్ సమావేశం శుక్రవారం రెంటాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీ పథకాలలో తెలంగాణ ఉద్యమంలో అమరులైన అమరవీరులకు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలం ఇవ్వడం సంతోషమని గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులని మోసం చేసిందని, తెలంగాణ ఉద్యమ ద్రోహులకు మంత్రి పదవులు ఇచ్చి నిజమైన ఉద్యమ కారులను పట్టించు కున్న పాపన పోలేదని తొమ్మిదిన్నర సంవత్సరాలు అధికారంలో వున్న కెసిఆర్ ఉద్యమ నాయకుడుగా అధికారంలోకి వచ్చి ఉద్యమకారులను గుర్తించక పోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. 2001 నుండి 2014 తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్రం సాధించే వరకు ఎన్నో కష్ట, నష్టాలకోర్చి అన్ని రకాలుగా ఆర్థికంగా నష్టపోయిన ఉద్యమకారులకు గుర్తింపు కార్డులను ఇవ్వాలని, తెలంగాణ ఉద్యమ కారులకు 20 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఉద్యమకారులకు నామినేట్ పదవులు ఇచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో జేఏసీ కన్వీనర్ ప్రొఫెసర్ కోదండరాం పిలుపు మేరకు వారి ఆదేశానుసారం కీలక పాత్ర పోషించి ఇల్లు వదిలి, బంధులు, రాస్తారోకోలు, దిష్టిబొమ్మ దహనం, వంటా వార్పు, సాగర హారం, మిలియన్ మార్చ్, సకలజనుల సమ్మెలో పాల్గొని ఎన్నో సార్లు బైండొవర్ కేసులు కాగా అహింసా పద్దతిలో గాంధేయ వాదంతో తెలంగాణ రాష్ట్రం కోసం పని చేసిన వారిని తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వన్నం రామారావ్, నాయిని శ్రీనివాస్ రెడ్డి, కాసం ఉప్పల్ రెడ్డి, బీమనపల్లి యాదగిరి, కుక్కల ఎల్లయ్య, ఎర్రిపోతుల మధుకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఆధ్వర్యంలో సోలార్ లైట్ ఏర్పాటు

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని వెంకట్రాంపురం గ్రామ పంచాయతీ పరిధిలోని సంగ్యా తండా గ్రామంలో సర్పంచ్ బానోత్ నీలమ్మ రాము నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

2024 క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో 2024 టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను మండల శాఖ అధ్యక్షులు సిహెచ్. వెంకట్రామనర్సయ్య క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో తొర్రూర్‌లో జరిగే విద్యా సదస్సుకు రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి హాజరవుతున్నందున ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బకాయిలను, ఉద్యోగ ఉపాధ్యాయుల జీతాలను 1వ తేదీన చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ భాద్యులు ఎన్.నర్సింహ రాజు, జి.సురేందర్, వి.నర్సయ్య, మోహన కృష్ణ, యూ.ప్రణయ్ కుమార్, జి.యాదగిరి, ఎస్కె.మునీర్ అహ్మద్, జి.గోవర్ధన్, జి.జయపాల్ రెడ్డి, ఎస్.రాధిక, వై.కరుణ, ఎన్.కృష్ణవేణి, ఎన్.శైలజ, వి.స్వర్ణలత, ఏ.ప్రణీత తదితరులు పాల్గొన్నారు.



సదస్సును విజయవంతం చేయండి

- **టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు చిక్కాల సతీష్**

నవతెలంగాణ-పెద్దవంగర

తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఎల్వైఆర్ గార్డెన్‌లో ఈ నెల 7న జరిగే విద్యా సదస్సును విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు చిక్కాల సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు సోమారపు ఐలయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి విద్యా సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా సదస్సులో రాజ్యాంగ విలువలు-భారత రాజకీయాలు అనేఅంశంపై హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ ప్రసంగిస్తారని, భారత రాజ్యాంగం, సమాజ అవసరాలు-పాలకుల విధానాలు అనే అంశంపై రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి ప్రసంగిస్తారని తెలిపారు. విద్యావంతులు, ఉపాధ్యాయులు, యువత అధిక సంఖ్యలో తరలివచ్చి విద్యా సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ...

టీపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు సోమారపు ఐలయ్యలు సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యారంగం సంక్షేమమే ధ్యేయంగా ఎల్లప్పుడూ టీపీటీఎఫ్ పని చేస్తుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను తనదైన శైలిలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటుగా సమస్యల పరిష్కారానికి కీలకంగా వ్యవహరిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కస్తూరి నరేష్, చింతల సురేష్, ప్రతాప్ రెడ్డి, ఆంజనేయులు, అరుణ, కోట మురళి, కోట వెంకటేశ్వర్లు, ప్రభాకర్, యుగేందర్, సీఆర్పీ వేముల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా సదస్సును విజయవంతం చేయండి

- **టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీశైలం**

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఈనెల 7వ తేదీన తొర్రూర్‌లో నిర్వహించనున్న విద్యాసదస్సు విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం టిపిటిఎఫ్ మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. మహబూబాబాద్ మండలాధ్యక్షుడు రాచకొండ ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం మాట్లాడుతూ సమకాలిన రాజకీయ, ఆర్థిక సామాజిక, విద్యారంగ పరిస్థితులను చర్చించుకుని మరింత అవగాహన పెంపొందించుకొనుటకు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తొర్రూర్ జోన్ స్థాయిలో సదస్సును నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సదస్సులో జస్టిస్ చంద్రకుమార్, ఉమ్మడి ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ఆకునూరు మురళి ఐఏఎస్ ముఖ్య వ్యక్తులుగా పాల్గొంటారని తెలియజేశారు. ఈ విద్యాసదస్సులో సంఘాలకు అతీతంగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రజా సంఘాలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బలాష్టి రమేష్, జిల్లా కార్యదర్శి చీకటి ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి సజ్జనము విద్యాసాగర్ నాయకులు గోవర్ధన్, శ్రీనివాస్, శ్రీనివాస్, సీహెచ్. శ్రీనివాస్, మురళి, సుధాకర్, శంకర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

- **ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**

నవతెలంగాణ-గూడూరు



అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. శుక్రవారం గూడూరు మండలంలోని కొల్లాపురం, తీగలవేణి, బొల్లెపల్లి గ్రామాలలో ప్రజాపాలన అభయస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని సదుద్దేశంతో దరఖాస్తుల స్వీకరణ చేపట్టామని అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలు అందిస్తామన్నారు.ఏజెన్సీ గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామన్నారు. అభయ హస్తం ఫారం దరఖాస్తు పూర్తి చేసే క్రమంలో తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు.ఈకార్యక్రమంలో కొల్లాపురం సర్పంచ్ పిన్నింటి సుధాకర్ రావు, తీగలలేని సర్పంచ్ వేం శైలజ మోహన్ రెడ్డి, బొల్లెపల్లి సర్పంచ్ లావుడియా సునీత సురేష్, ఎంపీటీసీలు బొద్దుగొండ గుర్రం కవిత, తీగలవేణి ఎంపిటిసి వేం వాసుదేవారెడ్డి, తాసిల్దార్ ఎం.అశోక్ కుమార్,ఎంపీడీవో రోజారాణి, ఏవో రాకేష్, అధికారులు పాల్గొన్నారు.

శిలాఫలకాలకే పరిమితమైన టీఆర్ఎస్ పాలన

మహబూబాబాద్: టిఆర్ఎస్ ప్రభుత్వపాలన శిలాఫలకాలకే పరిమితమైందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ విమర్శించారు. శుక్రవారం మహబూబాబాద్ మండలం వేమునూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఉత్తర తండాలో ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమమాన్ని ప్రారంభించారు. డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసినటువంటి శంకుస్థాపన ఫలకాలు అలాగే ఉన్నాయి గానీ ఉత్తర తండాలో ఎలాంటి గ్రామ అభివృద్ధి లేదు. వేమునూరులో గాని ఎలాంటి అభివృద్ధి జరగలేదని మండిపడ్డారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క నిరుపేది రైతు గాని, నిరుపేద కుటుంబీకుడు గాని ఖచ్చితంగా లబ్ధి పొంది వాళ్ళకంటూ మంచి గుర్తింపు వస్తుందని అది ఒక కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో వేమునూరు గ్రామ పంచాయతీని గాని ఉత్తర తండాను గాని తన కంటికి రెప్పల కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే టిఆర్ఎస్ బిజెపి నాయకుల మాటలు విని మోసపోవద్దని ఇలాంటి సమస్యలున్న సరే తన దృష్టికి తీసుకురావాలని నిత్యం మీకోసం సాయశక్తుల పని చేస్తానని ప్రజా పాలన దరఖాస్తు విషయంలో ఎలాంటి దళారులను నమ్మి మోసపో వద్దని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ హరిప్రసాద్ అధికారులు పాల్గొన్నారు.



ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని నాంచారి మడూరు, వెలికట్ట, వెంకటాపురం గ్రామాలలో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని తహసిల్దార్ వినోద్ కుమార్‌తో కలిసి ఎంపీపీ, జెడ్పీటీసీలు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో మహాలక్ష్మి, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా,చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పేదలకు వరం అభయహస్తం పథకాలని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నారు. ప్రజాపాలన సభల్లో దరఖాస్తు ఇవ్వలేక పోయిన వారు జనవరి 6వ తేదీతర్వాత తహసిల్దార్ కార్యాలయాల్లో అందజేసి రశీదులు పొందాలన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి నెలా మహిళలకు రూ.2500, అదే విధంగా గ్యాస్ సిలిండర్‌ను రూ.500కు అందజేయనున్నట్లు స్పష్టం చేశారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులు, కౌలు రైతులకు ఏడాదికి ఎకరానికి రూ.15 వేలుఅందించనున్నట్లు వివరించారు.గృహజ్యోతి పథకం ద్వారా ప్రతినెలా కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,చేయూత పథకం ద్వారా వృద్ధులకు నెలకు రూ.4వేల పింఛన, దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సింగారపు కుమార్,ఎస్సై జగదీష్,ప్రత్యేక అధికారి శోభన్ బాబు, ఎంపీవో గౌస్, సర్పంచులు గుంటుక యాదలక్ష్మి, పోసాని పుష్పలీల, శీలం లింగన్న గౌడ్,ఎంపీటీసీ కుంభం సుకన్య రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ కిసాన్ సేల్ ఉపాధ్యక్షుడు కాందాడి అశోక్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు పింగిలి ఉష, ఆర్ఐ రాహుల్, ఉప సర్పంచ్లు వెంకటేశ్వర్లు,దీకొండ యాకన్న గౌడ్,రవి నాయక్, పంచాయతీ కార్యదర్శులు ఉషారాణి,వార్డు సభ్యులు దేవేందర్ రాజు,నాయకులు దీకొండ శ్రీనివాస్, ఇమ్మడి శ్రీనివాస్, ఎద్దు మహేష్, మొగుళ్ళ లింగన్న గౌడ్, కోల ప్రభు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించండి

- **ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వీరబాబు**

నవతెలంగాణ-మరిపెడ



భారతవిద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల్లో సమస్యలపై సర్వే చేయడం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వీరబాబు తెలిపారు.శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని ఆర్జేఆర్ఎం డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో కలిసి వారి యొక్క సమస్యలను వీరబాబు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు వారి సమస్యలను వీరబాబుకు వివరించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మరిపెడ ఆర్జెఆర్ఎం డిగ్రీ కళాశాల పరీక్ష సెంటర్ స్క్వార్డు టీం అధికారులను కోరారు. పరీక్ష కేంద్రంలో ఇంజులేటర్స్ ప్రైవేట్, గవర్నమెంట్ కాలేజ్ అని అడుగుతున్నారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులను అలాంటి విషయాన్ని అడగకూడదు అని పరీక్షా కేంద్రాల్లో బెంచీలు విద్యార్థులకు పూర్తిస్థాయిలోఏర్పాటు చేయటం లేదని, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, కనీసం మౌలిక సదుపాయాలు పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ వీరబాబు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కుమ్మరికుంట్ల రమేష్, సాయి, సిద్దు, సుధీర్, మోహన్, శ్రీకాంత్, ప్రణయ్, శ్రీహరి, లాల్ పాల్గొన్నారు.



ఐఎన్‌టీఎస్ఓలో శ్రీచైతన్య విద్యార్థుల విజయదుందుభి

- **ప్రిన్సిపాల్ దాసరి మధు**

నవతెలంగాణ-మహబూబాబాద్

గత నవంబర్ నెలలో జరిగిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ (ఐఎన్‌టీఎస్ఓలో) లెవెల్-1 పరీక్షలో పాల్గొని 251 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి విజయదుందుభి మ్రోగించారని స్కూల్ ప్రిన్సిపల్ దాసరి మధు తెలిపారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో అభినందన సభ నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఐఎన్‌టీఎస్ఓ లెవెల్-1లో 251 ఉత్తీర్ణత సాధించి లెవెల్-2 పరీక్షను వచ్చే ఫిబ్రవరిలో రాయడానికి సంసిద్ధంగా ఉన్న విద్యార్థులను అభినందించారు. మొదటి లెవెల్‌లో మొత్తం 750 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 251 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం తమకు చాలా ఆనందంగా ఉందనితెలియజేశారు. ఈ 251లో మూడో తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులలో ఈటీఎస్ఓ విభాగంలో 38 మంది, ఎంటీఎస్ఓ విభాగంలో 87 మంది, ఎస్‌టీఎస్ఓ విభాగంలో 38 మంది, జీటీఎస్ఓ విభాగంలో 55 మంది, ఏటీఎస్‌వో విభాగంలో 33 మంది ఎంపికయ్యారని తెలియజేశారు. పోటీ పరీక్ష ఏదైనా విజయం శ్రీ చైతన్య విద్యార్థులదని, ఈ పరీక్ష ఫలితాలు మరొకసారి నిరూపించాయనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని, ఇంతటి విజయానికి కారణమైన ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. అనంతరం వారిని సర్టిఫికెట్లతో ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ లక్ష్మీనారాయణ, ఇన్చార్జి ఎస్వీఆర్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన పంజాల రామచంద్రు గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం వారి కుటుంబాన్ని అమ్మాపురం కాంగ్రెస్ నాయకులు పరామర్శించి మృతుని చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం మృతుని కుమారుడు పంజాల పాపయ్యకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రామచంద్రు అకాల మరణం తీరనిలోటని, మీ కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అమ్మాపురం కాంగ్రెస్ అధ్యక్షుడు జూలూరి జగన్, జిల్లా నాయకులు కందాడి అచ్చిరెడ్డి, ముద్దం మహబూబ్ రెడ్డి, మాచర్ల శ్రీనివాస్ గౌడ్, మాచర్ల శంకరయ్య గౌడ్, వార్డు సభ్యులు కోటగిరి సంతోష్ గౌడ్, గూడెల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-మహబూబాబాద్

హెూటల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా లేదా డిగ్రీ లేదా హోటల్ పరిశ్రమలో (ఫుడ్, బెవేరేజేస్) సర్వీస్ చేసిన అనుభవం కల్గి ఉండి పాస్ పోర్ట్ ఉన్న అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ అయిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ (టామ్‌కామ్) హైదరాబాద్ వారి ద్వారా జపాన్‌లో నెలకు 1 నుండి 1.5 లక్షల వరకు ఆకర్షణీయమైన జీతం ప్యాకేజితో ఉద్యోగ అవకాశాలు కల్పించబడుతున్నాయని జిల్లా ఉపాధి అధికారి ఆర్‌డియస్‌వి.రామ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సురక్షితమైన, చట్టబద్దమైన వలస మార్గాల ద్వారా రిక్రూట్ మెంట్ ప్రక్రియను సులభతరం చేయడంలో టామ్‌కామ్ అభ్యర్థులకు సహాయం చేస్తుందని, అభ్యర్థులు 22 నుండి 27 సంవత్సరాల మధ్య వారై ఉండాలని జపనీస్ భాషపై రెసిడెన్షియల్ శిక్షణ మరియు జపాన్‌లో పని చేయడానికి అవసరమైన అదనపు వృత్తి పరమైన నైపుణ్యాలు ఎంపిక చేయబడిన అభ్యర్థులకు తరువాత అందించబడును. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు నమోదు చేసుకోవడానికి తమ రెజ్యూంను hrm-tomcomletf@telangana.gov.inకి జనవరి 7, 2024లోగా ఈమెయిల్ చేయాలని జిల్లా ఉపాధి అధికారి పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు టామ్‌కామ్ హెచ్ఆర్ మేనేజర్, 9100798204, 7893566493, 9849639539, సంప్రదించాలన్నారు.

తండ్రిని హత్య చేసిన తనయుడు

నవతెలంగాణ-గూడూరు

ఆస్తి తగాదాల్లో కన్న తండ్రిని తనయుడు హత్య చేసిన సంఘటన మండలంలోని తీగలలేని గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. తీగలవేణి గ్రామానికి చెందిన కదలం లింగాచారి (70) హత్యకు గురయ్యాడు. గత కొంతకాలంగా ఆస్తి వివాదంలో తండ్రి కొడుకుల మధ్య వివాదం చోటు చేసుకుంది గురువారం రాత్రి మృతుడి చిన్న కుమారుడు కదలం ఛాతీ పై కొట్టడంతో మృతి చెందాడు. మృతుడి పెద్ద కుమారుడు బ్రహ్మాచారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాణా ప్రతాప్ తెలిపారు.



నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి

- **లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ కరస్పాండెంట్ దేవేందర్ రెడ్డి**

నవతెలంగాణ-తొర్రూరు

విద్యార్థులు ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని, ప్రతి ఆవిష్కరణ ఆలోచింప చేసే విధంగా ఉండాలని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హై స్కూల్‌లో జరిగిన సైన్స్ ఫెయిర్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నీతి అయోగ్ నిర్వహిస్తున్న అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో మూడు రోజులపాటు విద్యార్థులు, మెంటర్స్ ఆధ్వర్యంలో నూతన ప్రయోగాలను ఆవిష్కరించాలని తెలిపారు. ఈ ఆవిష్కరణలను శుక్రవారం పాఠశాలలో ప్రదర్శించారు. అటల్ ఇన్నోవేటర్ మిషన్ నెలకొల్పిన అటల్ టింకరింగ్ ల్యాబ్ విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ ల్యాబ్ ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. విద్యార్థులు రూపొందించిన ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్స్, ఆటోమేటిక్ డస్ట్ బిన్, పొలానికి సరిపోయే నీరు రాగానే అలారం మోగడం, అందులకు ఉపయోగపడే అద్దాలు,ట్రాఫిక్‌లేని లైనుకు అంబులెన్స్ మళ్లించే యంత్రం, గ్యాస్ లీక్డ్ డిటెక్టర్, రాడార్ సిస్టం మొదలైన మొదలైన ఆవిష్కరణలు ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మేటర్ పూజిత, సైన్స్ ఉపాధ్యాయులు భాస్కర్, నాగేశ్వరరావు, ఓం ప్రకాష్, శ్రీనివాస్, వెంకటేష్, మురళీకృష్ణ, పండరినాథ్, యాకోబ్, సైదులు, శ్రీహరి, నాగలక్ష్మి లింగయ్య, దిలీప్, రాజు, రవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవు

- **జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష**

నవతెలంగాణ-తొర్రూరు



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పల్లె దవాఖానాలలో సిబ్బంది సమయపాలన పాటించకుంటే శాఖపరమైన చర్యలు తప్పవని జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ చేసి, పలు రికార్డులను తనిఖీ చేశారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ఫిర్యాదులు అందిన నేపథ్యంలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి రోజు రోగులకు అందించే సేవల వివరాలు, మందుల వినియోగం, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, రోజు వారి హాజరు వివరాలు, సమయపాలనపై సమీక్ష నిర్వహించారు. వైద్య శాఖలో నిర్లక్ష్యం సహించరానిదని, ప్రతి రికార్డు అప్డేట్‌గా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పోస్టింగ్ ఉన్న వైద్య సిబ్బంది ఒకరు డిప్యూటేషన్ పై తొర్రూర్‌లో అక్రమంగా విధులు నిర్వహించడంపై విచారణ జరిపినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళిధర్, డాక్టర్ మిరాజ్, డాక్టర్ జ్వలిత, డాక్టర్ ప్రియాంక, డాక్టర్‌నందన, నర్సింగ్‌సిబ్బంది, సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం | జనవరి 06, 2024 | www.navatelangana.com

మహిళ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీపీ



నవతెలంగాణ-మల్హర్ రావు

మహిళ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మండల ఎంపిపి చింతలపల్లి మలహల్‌రావు అన్నారు. మండల కేంద్రమైన తాడిచెర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రభుత్వం మండలంలోని కొండంపేట, చిన్నతూండ్ల, మల్లా రం, నాచారం, పెద్దతూండ్ల, రుద్రారం, తాడిచెర్ల, వళ్ళంకుంట, ఎడ్లపల్లి గ్రామాల్లో మంజూరు చేసిన 45 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పథకం చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడారు గత ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ పథకంలో రూ.లక్ష మాత్రమే ఇచ్చిందని, కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం త్వరలో రూ.లక్ష తోపాటు తులం బంగారం ఇవ్వడం జరుగుతుందన్నారు.

అలాగే మహిళల సంక్షేమం కోసం మహాలక్ష్మి,ఉచిత బస్సు ప్రయాణం,గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు తదితర సంక్షేమ పథకాలు త్వరలో చేపట్టనున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కోమల, ఎంపిడిఓ నరసింహమూర్తి, ఎంపిటిసి ఏనుగు నాగరాని, ఆర్ఐ సరితా, ఎస్ఓ శివ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సింగరేణి క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిఎం



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి సంస్థ క్యాలెండర్ ను భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిఎంకార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాలను చేధించడంలో ఉద్యోగులంతా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఆంగ్ల నూతన సంవత్సరంలో ఉద్యోగులు, వారి కుటుంబీకులు ఆయుఃరారోగ్యాలతో విలిసిల్లాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం బండి వెంకటయ్య, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, ఏరియా ఇంజనీర్ రామకష్టారెడ్డి, ఫైనాన్స్ మేనేజర్ సీ.జే .సురేఖ, ఎస్టేట్ మేనేజర్ కుమారస్వామి, సివిల్ ఇంజనీర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్ సాధించిన బెల్లం భార్గవి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో చేరిన బెల్లం భార్గవి గోల్డ్ మెడల్ సాధించారు. జేఎన్టీయూహెచ్ లో గోల్డ్ మెడల్స్ సాధించిన బెల్లం భార్గవి జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ జేఎన్టీయూహెచ్ పరిధిలోని కళాశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 2022- 23 విద్యా సంవత్సరానికి బెల్లం భార్గవి ఎంబీఏలో రెండు గోల్డ్ మెడల్స్ హైదరాబాద్ క్యాంపస్ లోని ఆడిటోరియంలో శుక్రవారం అందుకున్నారు. హైదరాబాద్ క్యాంపస్లో టాపర్గా నిలబడమే కాకుండా యూనివర్సిటీ పరిధిలో టాపర్గా నిలిచి రెండు మోడల్ రెండు మెడల్స్‌ను సాధించారు. గోల్డ్ మెడల్స్ ను ఇస్రో చైర్మన్ శ్రీధర పనికిరా సోమనాథ్, వై చాన్సర్ కట్టా నరసింహారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. గోల్డ్ మెడల్ అందుకున్న భార్గవిని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ మేనేజ్మెంట్ హైదరాబాద్ హెడ్ ప్రొఫెసర్ సింధు, తోపాటు అధ్యాపకులు అభినందించారు. కాగా స్వస్థలం జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలంలోని వజినేపల్లి గ్రామం లోని బెల్లం తిరుపతి సౌజన్య ప్రథమ సంతానం. భార్గవి గోల్డ్ మెడల్స్ సాధించడంతో తల్లిదండ్రులు బంధి బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

కేజీబీవీలో అధికారుల ఆకస్మిక తనిఖీలు

- మౌలిక వసతులు, మెనూ పై ఆరా
- 'నవ తెలంగాణ' కథనానికి స్పందన..

నవతెలంగాణ-మల్హర్‌రావు

డిసెంబర్ 30న నవ తెలంగాణ దినపత్రిక రంగారెడ్డి మెయిన్ పేజీలో ప్రచురించిన కష్టాల్లో కస్తూరిబ్బా గాంధీ విద్యార్థులు అనే కథనానికి ఎట్టకేలకు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేస్ మిశ్రా స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా విద్యాశాఖ సెక్టోరి యల్ అధికారి కిషన్‌రావు మండలంలోని దుబ్బపేట గ్రామపరిధిలో ఉన్న కస్తూరిబ్బా గాంధీ ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యత భోజనం,విద్య బోధన, తాగునీరు, సిసి కెమెరాలు, ఆర్వో ప్లాంట్,ఉపాధ్యాయుల,విద్యార్థుల బయోమెట్రిక్ హాజరు, వంట గది,తరగతుల గదులు,స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, పాఠశాల ఆవరణ తదితర మౌలిక వసతులపై అరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం,విద్య అందించాలని పాఠశాల ఎస్ఓ ను ఆదేశించారు.విధులపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఉపాధ్యాయులను,సిబ్బందిని హెచ్చరించారు. బోధన, భోజనం, సౌకర్యాలపై బాలికలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ వెన్నెల పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో స్టిక్కర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో శుక్రవారం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బోట్ల శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో శుక్రవారం, పట్టాభి రామాలయం లో మున్నూరుకాపు సంఘము పటేల్స్ స్టిక్కర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అధ్యక్షులు పుప్పాల దీపక్ పటేల్ హాజరయ్యారు కుల సంఘం సభ్యులందరూ సంఘం బలోపేతనికి కృషి చేయాలని కోరారు.మంచి చెడులకు అందరు వెళ్ళాలి అన్నారు. రాజకీయ కురు వద్దులు కోలా జనార్దన్ పటేల్ కు సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జంగిలి శ్రీనివాస్‌రావుపటేల్, కార్యవర్గ సభ్యులు ,ఆవుల కిరణ్ పటేల్, విడిదినేని శంకర్ పటేల్, బోట్ల రాజు పటేల్, చాతారాజు భాస్కర్ పటేల్, తోట నవీన్ పటేల్, సుంకరి రమేష్ పటేల్, కొవ్వూరు రవి పటేల్, కాంపాటి కృష్ణమూర్తిపటేల్, పుప్పాల రామారావు పటేల్,బండారి రాజయ్య పటేల్, పత్తేం ప్రభాకర్ పటేల్, ప త్తేం శివ పటేల్ చింతానిప్పుల శ్రీధర్ పటేల్,దేవా గణేష్ పటేల్, హరీష్ పటేల్ పాల్గొన్నారు.

ఆర్ఎంపి, పీఎంపీ మండల అధ్యక్షునిగా రాములు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల ఆర్ఎంపి పిఎంపి వెల్ఫర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా నడిగొట్టి రాములు. ప్రధాన కార్యదర్శిగా ముదురుకోళ్ల విద్యసాగర్‌రెడ్డి. కోశాధికారిగా మహమ్మద్ అజ్మత్ పాషా. ఉపాధ్యక్షులుగా కర్రు రఘుపతి. వోడాపెల్లి భాస్కర్. సహాయ కార్యదర్శిగా అయిత శ్రీధర్. లను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో పనిచేసిన కూతురు రమణ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోగా ముఖ్యఅతిథులుగా జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్. ప్రధాన కార్యదర్శి దుబాసి బాలరాజు. వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు. జిల్లా చైర్మన్ చా చాగర్తి లక్ష్మీనారాయణ రాష్ట్ర కార్యదర్శి వెంకన్న. జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్. దూలం కుమార్. బోద్దుల సంతోష్. రఘు. జన్నయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో నూతన కమిటీని ఎన్నుకోగా వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్. రాజకుమార్.. రమేష్. అశోక్. రాంరెడ్డి, అంకుస్ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ధనంజయ శ్రీనివాస్ అంజి శివ నగేష్ అన్వర్ రమేష్ శంకర్ సాంబశివుడు పాల్గొన్నారు.

తప్పిపోయిన ఇద్దరిని పట్టుకున్న పోలీసులు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని మైలారం గ్రామంలో ఉన్న అడవిలో ఇద్దరు వ్యక్తులు తప్పిపోగా కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘనపురం ఎస్ఐ మచ్చ సామమూర్తి ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టి శుక్రవారం సాయంత్రం తప్పిపోయిన ఇద్దరిని పట్టుకొని కుటుంబ సభ్యులకు అప్పగించారు ఎస్సై కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మైలారం గ్రామానికి చెందిన గొనె సోమయ్య ఇంటి వద్ద ఫంక్షన్ కి బంధువులైన ఇనుగుర్తి గ్రామం కేసముద్రం కు చెందిన కొనుకటి వెంకటమ్మ (37) కొనుకటి మంజుల (35) రెండు రోజుల క్రితం మైలారం గ్రామంకి వచ్చారు అ ఇద్దరు ఆడవ్యక్తులు అడవిలోకి ఉదయం 11గంటలకు మరుగుదొడ్డి కని వెళ్లి అడవిలో తప్పిపోయారు మధ్యాహ్నం 2 గంటల వరకు ఇంటికి రాకపోయేసరికి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన ఎస్ఐ మచ్చ సాంబమూర్తి తన సిబ్బందితో బయలుదేరి డ్రోన్ కెమెరాతో అడవిలో వారి ఆచూకీ గురించి ఆరా తీశారు చుట్టుపక్కల గ్రామాలైన గాంధీనగర్, శ్యామ్ నగర్, పొనగల్లు, బాగిర్తి పేట, మొదలగు ప్రాంతాల ప్రజలకు సమాచారం అందించారు సాయంత్రం 6 గంటల సమయంలో ఆ తప్పిపోయిన ఇద్దరు ఆడ వ్యక్తుల ఆచూకీ గాంధీనగర్ సమీపంలోని డంబార్ ప్లాంట్ పక్క అడవి ప్రాంతంలో ఉన్నారని సమాచారం అందడంతో తప్పిపోయిన ఇద్దరు ఆడ వ్యక్తులను దొరక పట్టి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.



ఆన్‌లైన్‌లో పకడ్బంధీగా దరఖాస్తుల నమోదు



- జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రజాపాలన దరఖాస్తులను కట్టుదిట్టంగా ఆన్ లైన్ లో ఎంట్రీ చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో ప్రజా పాలన దరఖాస్తులను ఆన్ లైన్‌లో నమోదు చేసే అంశంపై డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో ప్రతిరోజు 20వేల వరకు ప్రజా పాలన దరఖాస్తులు వస్తున్నాయని, జనవరి 6 వరకు సుమారు 1లక్షా 40 వేల దరఖాస్తులు వస్తాయని, వాటిని ప్రభుత్వం రూపొందించిన ఆన్ లైన్ వెబ్‌సైట్ లో నమోదు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్‌లో నమోదు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్ రూపొందించిందని , మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులను డేటాఎంట్రీ ఆపరేటర్ లు ఆన్ లైన్ ప్రజా పాలన వెబ్ సైట్ లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం పై నమ్మకంతో ప్రజలు ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చి తమ దరఖాస్తులు సమర్పించారని, అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు సదరు దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేయడం చాలా కీలకమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు దరఖాస్తుదారుల వివరాలను ఎలాంటి చిన్న పొరపాటు కూడా లేకుండా ఆన్లైన్లో భద్రపరచాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాపాలన వెబ్ సైట్ prajapalana.telangana.gov.in లో డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు లాగిన్ అందిస్తామని, మండలాలలో అవసరమైన మేర కంప్యూటర్లు, వేగవంతమైన అంతర్జాలం మొదలగు ఏర్పాట్లు చేశామని, వెంటనే దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేయడం ప్రారంభించి ప్రభుత్వం నిర్దేశించిన జనవరి 17 గడువులోగా మన జిల్లాకు వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులను పూర్తిస్థాయిలో ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో దరఖాస్తుదారుల ఆధార్ కార్డు నెంబర్, రేషన్‌కార్డు నెంబర్, వారి కుటుంబ సభ్యుల వివరాలు, వారు దరఖాస్తు చేసుకున్న పథకాలకు సంబంధించిన వివరాలు (గ్యాస్ కనెక్షన్ నెంబర్ పట్టాదార్ పాస్ పుస్తకం నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్, ఉపాధి హామీ కార్డు నెంబర్, ఎఫ్ఐఆర్ నెంబర్ డెత్ సర్టిఫికెట్ నెంబర్, సదరం సర్టిఫికెట్ నెంబర్ మొదలగు) వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా కట్టుదిట్టంగా నమోదు చేసి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రజా పాలన దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేసే సమయంలో దరఖాస్తుదారుల వివరాలు అసంపూర్ణంగా ఉంటే వెంటనే సంబంధిత ఎంపీడీవో లేదా తహసిల్దార్ కు సమాచారం అందించాలని, దరఖాస్తుదారుల నుంచి అసంపూర్ణంగా ఉన్న సమాచారం సేకరించి వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని ఎట్టిపరిస్థితుల్లో దరఖాస్తులను తిరస్కరించడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు.ప్రజాపాలన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసే డేటాఎంట్రీ ఆపరేటర్లకు ప్రతి ప్రైవేట్ ఆపరేటర్ కు ఒక దరఖాస్తు 15 రూపాయలు, ప్రభుత్వ ఆపరేటర్‌కు 5 రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులలో పథకాల వారీగా వివరాలు నమోదు ప్రక్రియను కలెక్టర్ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు వివరించారు. ప్రజా పాలన దరఖాస్తుల ఆన్లైన్ ఎంట్రీ ప్రక్రియ మధ్యాహ్నం నుంచి ప్రారంభించాలని ప్రతిరోజు నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం వివరాలు ఎంటర్ ఇచ్చేసి సకాలంలో ప్రక్రియ పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. గోరీ కొత్తపల్లి నూతన మండలంగా ఏర్పడ్డ నేపథ్యంలో ఉద్యోగుల కొరత ఉన్నందున రేగొండలో కలుపడం జరిగిందనీ అన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ వెంట పంచాయితీ సెక్రెటరీ ,లేదా మరో ఉద్యోగి తప్పకుండా ఉండాలనీ,ఆపరేటర్ కు ఎన్ని అప్లికేషన్స్ ఇచ్చాం అన్నది తప్పకుండా రికార్డు మెయింటైన్ చేయాలనీ డాటా ఎంట్రీ పూర్తీ అయిన తరువాత దరకాస్తులను గ్రామ పంచాయితీ లలో భద్రపరచాలనీ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి. ఓ .లు , తాసిల్దర్లు, పంచాయితీ సెక్రటరీ లు, డేటా ఆపరేటర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే... పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటా





నవతెలంగాణ-ములుగు

ఢిల్లీకి రాజు అయిన తల్లికి బిడ్డేనేనని,నేను పుట్టిన గ్రామం రుణం తీర్చుకుంటానని మంత్రి సీతక్క అన్నారు. మంత్రి హోదాలో సీతక్క శుక్రవారం ములుగు మండలంలోని స్వగ్రామం జగ్గన్నపేట గ్రామానికి వచ్చిన పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు ధనసరి అనసూయ సీతక్కకి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ నేను మీ ఆడ బిడ్డను ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగిన బిడ్డను నేను పుట్టిన గ్రామం అభివృద్ధి చేసే బాధ్యత నాపైన ఉందని ప్రజలు నాపైన పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ములుగు ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తామని ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకుని వాళ్ళు చేసుకోవాలని అందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుచన రవళిరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సూర్యకిసాన్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కల్యాణి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, నునేటి శ్యామ్, ఉప సర్పంచ్ సదానందం, అర్రెం వెంకన్న తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్ మండల,గ్రామ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కన్నతల్లిని కొట్టి చంపిన కసాయి కొడుకు

- అడ్డు వచ్చిన మరో మహిళపై దాడి
- కొన ఊపిరితో మహిళ



నవతెలంగాణ-రేగొండ

కన్నతల్లిని అతి కిరాతకంగా రోకల్బండతో కొట్టి చంపిన సంఘటన రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసుల కథనం మేరకు వివరాలు,రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన కంచరకుంట్ల రాజిరెడ్డి గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి మతిస్థిమితం లేకుండా తిరుగుతూ ఉండేవాడు. రాజిరెడ్డిని కుటుంబ సభ్యులు వైద్య పరీక్షలు నిర్వహించడంతో మామూలు వ్యక్తిగా ఆరోగ్యం గా ఉన్నాడు ఈ క్రమంలో మళ్లీ తనకు ఉన్న వ్యవసాయ పనులు చేసుకుంటూ ఉండేవాడు. ఈ క్రమంలో గత పది రోజుల నుండి మతిస్థిమితం సమస్యలు ప్రారంభమై గురువారం అర్ధరాత్రి తన భార్యసునీత, తల్లితో గొడవకు దిగాడు. తన తల్లి హైమావతి, భార్య సునీతలు పారిపోవడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో వెంబడించి తన తల్లి హైమావతి 65 సంవత్సరాలు, రోకలిబండతో తల, ముఖంపై విచక్షణ రహితంగా గట్టిగా బాధడంతో అక్కడికక్కడే మృతి చెందింది. కాగా తన భార్య సునీత కేకలు అరుపులు వేయడంతో రాజిరెడ్డి ఇంటి పక్కన ఉన్న ఊకంటి జ్యోతి ఒకసారిగా బయటకు వచ్చి గొడవను ఆపేందుకు అడ్డుగా రావడంతో మతిస్థిమితం లేని రాజిరెడ్డి ఆమెను తలపై గట్టిగా బాధడు, దీంతో తలకు బలంగా తీవ్రగాయాలు కావడంతో స్పృహ కోలిపోయి పడిపోయింది. గొడవ జరుగుతున్న విషయం గమనించిన చుట్టుపక్కల ఇళ్లవారు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో గమనించిన రాజిరెడ్డి అక్కడినుండి పారిపోయాడు. జ్యోతి పరిస్థితి విషమంగా ఉండడంతో 108కు సమాచారం అందించిన గ్రామస్తులు ఆమెను చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్కు తరలించారు.

విషయం తెలుసుకున్న రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నాడు. అప్రమత్తమైన పోలీసులు బందాలుగా విడిపోయి నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, రాజిరెడ్డి నిందితుని ఫోటోను వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేసి వివిధ గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసి ఆచూకీ తెలిసిన వారు పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాల్సిందిగా కోరారు.కాగా నిందితుడు గోరు కొత్తపల్లి మండలం చిన్నకోడపాక గ్రామంలో అనుమానాస్పదంగా కనిపించడంతో గ్రామస్తులు రాజిరెడ్డిని దొంగగా భావించి అదుపులోకి తీసుకొని తాళ్లతో కట్టేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా నిందితుడు రాజిరెడ్డిని చిట్యాల సిఐ వేణు చందర్, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. సంఘటన స్థలానికి భూపాలపల్లి డిఎస్పి రాములు, హాజరై సంఘటన స్థలాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు.


ఉత్తమ మహిళ జీపీ ఉద్యోగులకు అవార్డులు ప్రధానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

సాయిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు పురస్కరించుకుని అల్ ఇండియా అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ నెంబర్ 542. జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శంకర్,పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కె.వెంకటస్వామి,ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మన్ చేతులమీదుగా కాళేశ్వరం జోన్ మల్హర్ మండలంలో ఉత్తమ మహిళ పంచాయతీ కార్యదర్శుల నుంచి ఉద్యోగులుగా ఎంపికైన వేల్పుల సరిత (ఇప్పులపల్లి, జీపి) అజ్మీరా సునీత (అడ్వాలపల్లి ,జీపి), సామల వెన్నెల (ఆన్ సాన్ పల్లి ,జీపి) ముగ్గురు పంచాయతీ కార్యదర్శులతోపాటు తాడిచెర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో సపాయి కార్మికురాలు అక్కపాక ఓదెమ్మకు గోల్డ్ మెడల్స్, ప్రసంశ పత్రాలు,అవార్డులు,శాలువాతో ఘనంగా సన్మానాలు,పూలే జీవిత చర్రిత గ్రంథం అందజేసినట్లుగా ఎంపిక కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్,జాతీయ మానవ హక్కుల మండలి మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ లు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడారు మహానియురాలు సావిత్రీబాయి పూలే 194 జయంతిని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రములోని అమర్ చంద్ కల్యాణ మండపం జెండా చౌరస్తాలో ప్రశంస పత్రాలు,మెమెంటోలు అందజేసినట్లుగా తెలిపారు.



తాగునీటి సమస్య లేకుండా చూడాలి : జీఎస్ఆర్



- అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వ భూములను కాపాడాలి
- పనిచేయని అధికారులపై చర్యలు తప్పవు

నవతెలంగాణ-భూపాలపల్లి

రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని పట్టణ ప్రజల కు త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్.వెంకటరాణి సిద్దు అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తా గునీటి విషయంలో సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ము న్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో మిషన్ భగీరథ నీటిని సక్రమంగా సరఫరా చేయాలని సూచించారు. చెరువు శిఖాలు, ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములను కాపాడాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో పనిచేయని అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ క్రమంలో పలువురు కౌన్సిలర్లు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసు స్పందించిన ఎమ్మెల్యే తొందరగా పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. పది రోజుల్లో సమస్యలు లేకుండా అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, మున్సిపల్ డిఈ రవీంద్రనాథ్ , వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

డ్రగ్స్‌తో జీవితాలు నాశనం చేసుకోవద్దు

- జిల్లా అదనపు ఎస్పీ ఎ.నరేష్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

డ్రగ్స్ బారినపడి జీవితాలను నాశనం చేసుకోరాదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పి ఏ. నరేష్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పి కిరణ్ ఖరే ఆదేశాలతో భూపాలపల్లి డిఎస్పీ రాములు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జూనియర్ కళాశాల, పాఠశాల విద్యార్థులతో ర్యాలీ తో పాటు, యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చెడు మార్గాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ బారిన పడి ఎంతో మంది జీవితాలు దుర్భరం అయ్యాయని, వ్యసనాలకు బానిసలుగా కారాదన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ విషయం తెలిసిన తక్షణమే పోలీసులకు సమాచారం ఇస్తే తప్పక చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రుల కష్టాలు గుర్తు పెట్టుకుని క్రమశిక్షణతో చదువుకుంటూ కళాశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఏ.రాములు, సిఐ రాంనర్సింహా రెడ్డి, ఎస్సైలు సంధ్యారాణి, శ్రీలత, శ్రావణ్, పోలిసు సిబ్బంది పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : డిఎస్పీ

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోవాలని కాటారం డీఎస్పీ జి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అదేశాలతో కళాశాల, పాఠశాల విద్యార్థులతో కాటారంలో పోలీసులు నిర్వహించిన యాంటీ డ్రగ్స్ ర్యాలీలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మాదక ద్రవ్యాలు రవాణ చేసినా, అమ్మినా చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డ్రగ్స్ వినియోగం ప్రాణాంతకమన్నారు. దేశ శక్తిని, యువతను నిర్వీర్యం చేస్తుందని తెలిపారు. డ్రగ్స్ సమాజ మనుగడకు, యువత జీవితానికి వినాశనకారి అన్నారు. దీన్ని పారద్రోలేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రవాణా, వినియోగంపై పటిష్ట నిఘా పెట్టినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువతతో మానవ హారం, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కా టారం సిఐ పి. రంజిత్ రావు, ఎస్సై ఎం. అభినవ్, పోలిసు అధికారులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.



విద్యార్థులతో భారీ ర్యాలీ

గణపురం : విద్యార్థిని విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గణపురం ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో వివిధ పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత మత్తు పదార్థాలకు బానిసై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అన్నారు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పొలుసాని లక్ష్మీనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.